RNI No. APTEL/2012/53127
TELANGANA VANI TELUGU DAILY
# తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక
The Voice of Telangana
Published From KARIMNAGAR, HYDERABAD, ADILABAD, NIZAMABAD, WARANGAL, KHAMMAM, NALGONDA,
సంపుటి: 16 సంచిక : 63 ఆదివారం 21. 6. 2026 ఎడిటర్: జేరిపోతుల సంపత్ వెల: 2.00

విలేకరులు కావలెను
తెలంగాణ వాణి దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
9182328292

## వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజనలో 70 లక్షల మందికి ఉద్యోగాలు

### ప్రధాన మంత్రి నరేంద్రమోడీ



- 'ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన' (పీఎం-వీబీఆర్‌వై) కింద 70 లక్షల మందికి ఉద్యోగాలు
- యజమానులకు రూ.2,400 కోట్ల ప్రోత్సాహకాలు
- ప్రభుత్వం, యువత, పరిశ్రమలు కలిసి పనిచేస్తే ఉద్యోగాలు అనేకరెట్ల మేర పెరుగుతాయి

## పవన్ కల్యాణ్ ముసుగులో తెలంగాణలో బీజేపీ ప్లాన్



- టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్
- రాష్ట్రంలో మళ్ళీ వచ్చేది కాంగ్రెస్
- ప్రభుత్వమేనని ధీమా
బీజేపీ ప్రాంతీయ పార్టీలను చీల్చుతున్నారు
- ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఉన్న ఉద్యోగాలు ఊడగొడుతున్నారు



### తెలంగాణ పర్వతారోహకురాలు అన్విత సరికొత్త రికార్డు

- ఏడు ఖండాల లక్ష్యంలో ఆరు శిఖరాలు ధిరోహించిన తెలంగాణ బిడ్డ
- భారతీయ పర్వతారోహకురాలు పడమటి అన్విత మరో ప్రతిష్టాత్మక మైలురాయి పూర్తి
- 19 జూన్‌న ఉత్తరఅమెరికాలోనే అత్యంత ఎత్తైన పర్వత శిఖరం మౌంట్ డెనాలీ (6,190 మీటర్లు) ను విజయవంతం

## ఢిల్లీ వేదికగా మెట్రో ఫేజ్-2 పంచాయతీ..

### 'అశ్వినీ వైష్ణవ్‌తో సమావేశం ఏర్పాటు చేయండి'.. కిషన్‌రెడ్డికి రేవంత్ లేఖ



- మెట్రో రైలు పెండింగ్ అంశాల పరిష్కారానికి జోక్యం చేసుకోవాలి
- ఐఆర్ఎఫ్‌సీ ఫైనాన్సింగ్, మెట్రో ఫేజ్-2 అంశాలపై చర్చించాలి
- ఈ నెల 22, 23వ తేదీల్లో తాను ఢిల్లీలో ఉంటానని వెల్లడి
- "మెట్రో రైలు హైదరాబాద్‌కు, రాష్ట్రానికీ అత్యంత కీలకమైన మౌలిక వసతుల ప్రాజెక్టు

హైదరాబాద్ తెలంగాణ వాణి)
హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు ఫేజ్-2కు సంబంధించిన పెండింగ్ అంశాలకు ఢిల్లీ వేదికగా మారింది. నిధుల విడుదలపై న్యూఢిల్లీ వేదికగా కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపేందుకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సిద్ధమయ్యారు. ఈ విషయమై కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని కోరుతూ కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డికి సీఎం రేవంత్ రెడ్డి లేఖ రాశారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 విస్తరణ పనులు, ఐఆర్ఎఫ్‌సీ ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్) నిధుల విడుదలకు సంబంధించిన పెండింగ్ అంశాల త్వరితగతిన పరిష్కారం కోసం కేంద్ర మంత్రి చొరవ చూపాలని, ఈ విషయమై జూన్ 16న తాను రాసిన మునుపటి లేఖను సీఎం ఈ సందర్భంగా ప్రస్తావించారు. జూన్ 22, 23 తేదీల్లో తాను న్యూఢిల్లీ పర్యటనలో ఉండనున్నట్లు లేఖలో పేర్కొన్న ముఖ్యమంత్రి.. ఈ పర్యటనలోనే కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో భేటీ అయ్యేలా సమయం కేటాయించాలని కోరారు. కిషన్ రెడ్డి తో కలిసి తాను రైల్వే మంత్రిని స్వయంగా కలవాలని భావిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి, హైదరాబాద్ నగర ప్రయాణ అవసరాలకు అత్యంత కీలకమైన ఈ పట్టణ మౌలిక సదుపాయాల ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లేందుకు ఈ సమావేశం ఒక నిర్మాణాత్మక వేదికగా మారుతుందని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ చర్చలకు అవసరమైన సంబంధిత అధికారిక ఒప్పందాలు, నివేదికల ప్రతులను కూడా తానే స్వయంగా వెంట తీసుకు వస్తానని స్పష్టం కోరారు.

## రెండేళ్లు ధైర్యంగా బ్రతకండి, మళ్లీ కేసీఆర్ వస్తాడు



- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండలం పొన్న గ్రామంలో పర్యటన
- ఇటీవల ఆత్మహత్య చేసుకున్న రైతు నుగూరే పాండురంగ్ కుటుంబానికి పరామర్శ

హైదరాబాద్ తెలంగాణ వాణి)
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండలం పొన్న గ్రామంలో పర్యటించారు. ఇటీవల ఆత్మహత్య చేసుకున్న రైతు నుగూరే పాండురంగ్ కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకులతో కలిసి పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు కురిపించారు. రైతు కుటుంబానికి ధైర్యం చెప్పండని కేసీఆర్ తమను ఇక్కడికి పంపించారని అన్నారు. రెండేళ్లు దయచేసి ధైర్యంగా బ్రతకండి, మళ్లీ కేసీఆర్ వచ్చి మిమ్మల్ని కళ్ళలో పెట్టుకుని చూసుకుంటామని చెప్పమ్మన్నాడని తెలిపారు. పంట కొనలేదని రైతు విషం తాగి పడిపోతే ఒక్క అధికారి కూడా పట్టించుకోలేదని మండిపడ్డారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి రైతు పరిస్థితి ఇదేనని అన్నారు. పాండురంగ్ కుటుంబానికి కనీసం రుణమాఫీ కాలేదు, రైతుబంధు కూడా పడటం లేదని చెప్పారు. చనిపోయిన ప్రతీ రైతుకి కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా రూ.25 లక్షల పరిహారం ఇవ్వాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కుటుంబంలో చదువుకున్న పిల్లలు ఉంటే వాళ్ళకి తప్పకుండా ఉద్యోగం ఇవ్వాలని అన్నారు. ధాన్యం కొనక, లంచం సిస్టం పెట్టి, కనీసం మార్కెట్ యార్డులో నీళ్లు కూడా లేవని విమర్శించారు. కాబట్టి ఇవన్నీ ప్రభుత్వ హత్య లేనని ఆరోపించారు. నిజంగానే ధాన్యం కొనడంలో ప్రభుత్వం రికార్డ్ సృష్టించి ఉంటే పాండురంగ్ అనే రైతు ఎందుకు చనిపోయాడని ప్రశ్నించారు. కరోనా సమయంలో కూడా తాము 8500 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసామని, ప్రభుత్వం చెప్పే మాటలు నమ్మవద్దని అన్నారు. కావాలంటే కొనుగోలు కేంద్రాల దగ్గరికి వెళ్లి అడగాలని సూచించారు

## రైతుల ఖాతాల్లోకి రూ.2 వేలు చొప్పున పీఎం కిసాన్ డబ్బులు జమ



పీఎం కిసాన్ డబ్బులు విడుదలయ్యాయి. ప్రధాని మోదీ 23వ విడత నిధులను విడుదల చేశారు. ఈ విడత ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న 9.44 కోట్ల మందికి పైగా అర్హులైన రైతుల బ్యాంకు ఖాతాల్లోకి రూ. 2,000 చొప్పున మొత్తం రూ. 18,880 కోట్లు నేరుగా జమయ్యాయి. ఈ విడతలో దేశ వ్యాప్తంగా సుమారు 2.18 కోట్ల మంది మహిళా రైతులు లబ్ధి పొందడం విశేషం. 2019 ఫిబ్రవరిలో ప్రారంభమైన ఈ పథకం ద్వారా ఇప్పటివరకు రైతులకు అందిన మొత్తం సాయం రూ. 4.46 లక్షల కోట్లు దాటింది. పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీ జిల్లా తారకేశ్వర్ నుంచి ఇవాళ ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిష్టాత్మక పీఎం కిసాన్ విడుదల చేశారు.

## పాక్‌లో మీడియా స్వేచ్ఛ లేదు: జేడీ వాన్స్



- ఇరాన్‌తో కుదుర్చుకున్న ఒప్పందానికి సంబంధించిన పూర్తి వివరాలను విడుదల చేయడంలో జాప్యం
- అమెరికా-ఇరాన్ డీల్‌కు ఖతార్‌తో కలిసి పాకిస్థాన్ మధ్యవర్తిత్వం
- జూన్ 15న మధ్యంతర శాంతి ఒప్పందాన్ని ట్రంప్ ప్రకటన
- రాజ్యాంగపరమైన రక్షణలు లేకపోవడంతోనే ఈ ఆలస్యం

## పోక్సో కేసులో బండి భగీరథ్‌కు బెయిల్



- భగీరథ్‌కు మల్కాజిగిరి కోర్టు బెయిల్ మంజూరు
- నెల రోజులకు పైగా జైల్లో ఉన్న భగీరథ్
- ఓ మైనర్ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తన
- బండి భగీరథ్ పై గత మే 8వ తేదీన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో పోక్సో కేసు

## సింగరేణి అధికారుల పీఆర్పీ చెల్లింపునకు డిప్యూటీ సీఎం లంచం అడుగుతున్నారు



- తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
- భూపాలపల్లి జిల్లాలోని బోగు గనులలో పర్యటన
- కారుణ్య నియామకాలు, మెడికల్ బోర్డు లాంటి కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



## కింద్రాబాద్ పరేడ్ మైదానంలో యోగా సాధన..

- తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు హాజరు
- ఏటా మాదిరిగానే యోగా కార్యక్రమం నిర్వహించినట్టు తెలిపిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

## సింగరేణి స్కామ్ బయటపడుతుందనే కిషన్‌రెడ్డిని టార్గెట్ చేశారు



- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు
- తెలంగాణ రాష్ట్రంలోని సింగరేణిలో జరిగిన భారీ కుంభకోణం
- మూసీ నది పునరుద్ధరణ ప్రాజెక్టుకు బీజేపీ ఎంతమాత్రం వ్యతిరేకం కాదు
- ఆ ప్రాజెక్టు వల్ల ఇళ్లు కోల్పోయే బాధితులకు ముందుగా పూర్తి స్థాయిలో న్యాయం చేయాలి

## సీఆర్టీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఉట్నూర్, జూన్ 20 (తెలంగాణ వాణి)**
ఉట్నూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం సీఆర్టీలతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఆర్టీల సమస్యలను తెలుసుకున్న ఆయన, ఏజెన్సీ ప్రాంత సీఆర్టీల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామాల్లోని విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో సీఆర్టీలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవం



**నిర్మల్ - భైంసా:జూన్ 20 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని ఆల్ఫోర్స్ పాఠశాలలో ముందస్తు యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు 'యోగా' అక్షరాల ఆకారంలో కూర్చొని ప్రత్యేక విన్యాసాలు ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు.పలు యోగా ఆసనాలను ప్రదర్శిస్తూ యోగా ప్రాముఖ్యతను చాటిచెప్పారు. ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ యోగా అనేది భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప వరమని పేర్కొన్నారు.ప్రతిరోజూ యోగా చేయడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత,ఏకాగ్రత పెరుగుతాయని వివరించారు. విద్యార్థులు చదువుతో పాటు యోగాను కూడా జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య



**నిర్మల్, జూన్ 20(తెలంగాణ వాణి ప్రతినిధి)**
సారంగాపూర్ మండలంలోని కంకట గ్రామానికి చెందిన నడికుడి లస్మన్న తన కుటుంబం లో జరిగిన ఊహించని సంఘటనలు యువకులైన కుమార్తె మరణం ,కుమారుని మరణం గత ఏప్రిల్ నెల లో అనారోగ్యం తో తన భార్య మరణం తో చాలా కృంగి పోయారు.నిన్నటి నుండి కనిపించక పోవడంతో బంధువులు ఈ రోజు ఉదయం నుండి వెదకడం ప్రారంభించగా నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ సమీపంలోని మునిపల్లి శివారులో శవమై కనిపించారు. గ్రామము లో అందరితో కలిగొలుపు గా ఉండే వ్యక్తి మరణం తో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## యువత హక్కుల కోసం కాంగ్రెస్ పోరాటం కొనసాగుతుంది : ఆత్రం సుగుణక్క



**ఆసిఫాబాద్, జూన్ 20 (తెలంగాణ వాణి)**
దేశ యువత భవిష్యత్తుతో కేంద్ర ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క విమర్శించారు. శనివారం డీసీసీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రశ్నాపత్రాల లీకులు, పరీక్షల రద్దులు, ఉద్యోగ నియామకాలలో జాప్యాలతో యువత తీవ్ర నిరాశకు గురవుతోందన్నారు. ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీని కేంద్ర ప్రభుత్వం అమలు చేయలేదని ఆరోపించారు. తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, ఉద్యోగాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తోందని, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను వేగవంతం చేసిందని పేర్కొన్నారు. యువత హక్కుల పరిరక్షణ, ఉద్యోగ అవకాశాల పెంపు, నాణ్యమైన విద్య కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని ఆమె స్పష్టం చేశారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

### కలెక్టర్ భవేశ్ మిశ్రా



**నిర్మల్, జూన్ 20 (తెలంగాణ వాణి)**
జిల్లాలోని పేద ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. శనివారం నిర్మల్ ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన, ఓపీ నమోదు ప్రక్రియ, వైద్య సేవల అందుబాటు, రోగుల సౌకర్యాలను పరిశీలించారు. రోగులకు సకాలంలో వైద్య సేవలు, పరీక్షలు అందించాలని, ఆసుపత్రి రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఆసుపత్రి పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వైద్య సేవలలో నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. అనంతరం నూతన క్రిటికల్ కేర్ విభాగాన్ని పరిశీలించి, మిగిలిన పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో ఆసుపత్రి పర్యవేక్షకులు గోపాల్ సింగ్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ శారద, వైద్యశాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభకు పట్టం.. బోథ్ రెసిడెన్షియల్ విద్యార్థుల ఘనత

**టాపర్లను సత్కరించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా**
**ఆదిలాబాద్, జూన్ : 20 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**
విద్యాభ్యాసంలో పట్టుదల, కృషి ఉంటే లక్ష్యాలను సునాయాసంగా చేరుకోవచ్చని బోథ్ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు మరోసారి నిరూపించారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఆ పాఠశాల విద్యార్థులను జిల్లా కలెక్టర్ రాజర్షి షా కలెక్టరేట్‌లోని తన కార్యాలయంలో ప్రత్యేకంగా సత్కరించారు.పదో తరగతి వార్షిక పరీక్షల్లో బోథ్ రెసిడెన్షియల్ పాఠశాలకు చెందిన విద్యార్థినులు ఆర్. స్వాతి, కె. రిషిత అద్భుతమైన మార్కులు సాధించి ప్రతిష్టాత్మక బాసర ట్రిపుల్ ఐటీ లో సీట్లు దక్కించుకున్నారు.



మారుమూల గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు అత్యున్నత విద్యాసంస్థల్లో స్థానం సంపాదించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యధిక మార్కులతో టాపర్లుగా నిలిచిన విద్యార్థినులు అక్షయ, శ్రీజలను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఘనంగా సత్కరించారు. వారి ప్రతిభను కొనియాడుతూ, ఇదే స్ఫూర్తితో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని చదువును కొనసాగించి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ విజయాల్లో భాగస్వాములైన విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను కలెక్టర్ అభినందించారు. విద్యార్థుల ప్రతిభ జిల్లా గర్వకారణమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సంగీత, వైస్ ప్రిన్సిపాల్స్ లత, మాధవి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికల కళాశాలలో ముందస్తు అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

**హుస్నాబాద్ జూన్ 20 (తెలంగాణ వాణి ఆర్ సి)**
హుస్నాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో ముందస్తు అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ వి.లలిత అధ్యక్షత వహించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం అధ్యాపకేతర బృందం, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థినిలు అందరూ కలిసి యోగా దినోత్సవం ప్రతిజ్ఞను చేయడం జరిగింది. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ వి.లలిత మాట్లాడుతూ యోగా చేయడం వలన శారీరక దృఢత్వం మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని తెలుపుతూ ధ్యానం చేయడం వలన ఏకాగ్రత పెరుగుతుందని పేర్కొంటూ విద్యార్థినిలు ఏకాగ్రతతో చదివి వారి లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. అనంతరము కళాశాల జూనియర్ అసిస్టెంట్ యోగా నిపుణురాలు కే. గీతాంజలి వివిధ రకాలైన ఆసనాలను మరియు ధ్యానాన్ని గురించి తెలియజేస్తూ కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపక బృందము, అధ్యాపకేతర బృందము, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థుల చేత యోగాసనాలను వేయిస్తూ ధ్యానం చేయించడం జరిగింది.యోగా నిపుణురాలు కే.గీతాంజలి విద్యార్థిని లు వేసిన యోగాసనాలు అందరిని అలరించడం జరిగింది.ఈ కార్యక్రమం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డి.కర్ణాకర్ పర్యవేక్షణలో జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం డి. రవీందర్,టి.నిర్మల దేవి, బి లక్ష్మయ్య, ఏ సంపత్, ఎస్ కవిత, కే స్వరూప,+.కవిత , ఆస్మా పిర్దోస్, ఓ.రాణి, లైబ్రేరియన్ బి.హిమ బిందు, జూనియర్ అసిస్టెంట్లు కే.గీతాంజలి,ఎస్.రాములు,రికార్డ్ అసిస్టెంట్ టి.రమాదేవి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థినిలు పాల్గొన్నారు.



## కార్మికులకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం: మంత్రి వివేక్ వెంకటస్వామి

**పటాన్‌చెరు, జూన్ 20 (తెలంగాణ వాణి)**
ఈఎస్ఐ ఆసుపత్రుల్లో కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. శనివారం రామచంద్రాపురం ఈఎస్ఐ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించిన ఆయన, రోగులకు అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాలను పరిశీలించి రోగులతో మాట్లాడారు. అనంతరం అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆసుపత్రుల్లో ఆధునిక వైద్య సేవల విస్తరణ, మౌలిక సదుపాయాల బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రోగుల అవసరాలకు అనుగుణంగా అదనపు వైద్యులు, సిబ్బంది, వైద్య పరికరాలు, మందులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని



అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉద్యోగ విభాగం సెక్రటరీ హరిచందన, పఠాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాటా శ్రీనివాస్ గౌడ్,



ఈఎస్ఐ ఆసుపత్రి అధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆత్మ బంధువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**438 మంది ప్రతిభావంతులైన విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ**
**పటాన్‌చెరు, జూన్ 20 (తెలంగాణ వాణి):**
పటాన్‌చెరు నియోజకవర్గ చరిత్రలో తొలిసారిగా 10వ తరగతి పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన 438 మంది విద్యార్థులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి రూ.35 లక్షల సొంత నిధులతో కొనుగోలు చేసిన సైకిళ్లను పంపిణీ చేశారు. శనివారం మైత్రి మైదానంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించి ఉన్నత లక్ష్యాల సాధనకు ప్రేరేపించాలనే ఉద్దేశంతో ఈ





కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. పదో తరగతి భవిష్యత్ విద్యాభ్యాసానికి కీలక దశ అని, కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. విద్యారంగ అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, పాఠశాలల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## మండలం మహిళా సమాఖ్య సమావేశం

**నాగిరెడ్డిపేట మండలం జూన్ 20:( తెలంగాణ వాణి ప్రతినిధి)**
నాగిరెడ్డిపేట మండలంలోని మండల సమైక్య సంఘం అధ్యక్షురాలు శాంత అధ్యక్షతన ఐకెపి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న ఏటీఎం దత్తు మాట్లాడుతూ .... గ్రామీణ ప్రాంతాలలోని మహిళా సంఘాల ఆర్థిక అభివృద్ధికి ప్రతి ఒక్కరు పాటుపడి బాధ్యతగా తీసుకొని కృషి చేయాలని కోరారు . మహిళలు స్వయం సమృద్ధి సాధించేందుకు తిరిగి కాలిక ప్రణాళికలను రచించారని తెలిపారు . ఇట్టి కార్యక్రమంలో మండల మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు .

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**హైదరాబాద్/శేరిలింగంపల్లి, జూన్ 20 (తెలంగాణ వాణి)**
అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొండాపూర్‌లోని న్యూబ్లూమ్ హైస్కూల్‌లో యోగా అవగాహన, సాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా గురువు వి. రామారావు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో కలిసి యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యాన సాధనలు నిర్వహించారు. విద్యార్థుల జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, మానసిక ప్రశాంతత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే యోగా విధానాలను వివరించారు. ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ యోగా సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించే జీవన విధానమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో




పాఠశాల కరస్పాండెంట్ కిరణ్, యోగా ట్రైనర్ లక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## తడ్కల్ లో టివైజెఎఫ్ సమూహ సమావేశం



**సంగారెడ్డి/ కంగ్టి జున్ 20,( తెలంగాణ వాణి ప్రతినిధి)**
సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిదిలోని తడ్కల్ గ్రామం లో శనివారం టివైజెఎఫ్ సమూహ సమావేశం నిర్వహించరు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా టివైజెఫ్ రాష్ట్ర కార్యనిర్వహక అధికారి షేక్ మహబూబ్, హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సందర్బంగా టివైజెఎఫ్ సమూహంలోని సభ్యుల సమస్యలను పరిష్కరించడమే టీవైజెఎఫ్ సమూహం ముఖ్య ఉద్దేశమని అన్నారు. పాత్రికేయునిగా చలామణి అవుతున్న ప్రతి ఒక్కరు ప్రాంతీయ ప్రజల సమస్యలపై నిరంతరం కథనాలు రాసి ఎటువంటి నిబద్ధత కలిగిన వార్తా ప్రచురితం చేసే పాత్రికేయులు టివైజెఎఫ్ సమూహంలో కొనసాగుతారని అన్నారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి ప్రభుత్వాధికారులకు చేరవేసి సమూహమే టివైజెఎఫ్ సమూహం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైజేఎఫ్ సమూహ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా సభ్యులు, మండల సభ్యులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధితో పేదలకు ఆర్థిక భరోసా: ఎమ్మెల్యే సంజయ్ కుమార్




**రాయికల్, జూన్ 20 (తెలంగాణ వాణి):**
రాయికల్ పట్టణం, మండలానికి చెందిన 40 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.12.60 లక్షల చెక్కులు, 17 మంది ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి/షాదీ ముబారక్ పథకం కింద రూ.17 లక్షల విలువైన చెక్కులను జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. సీఎం సహాయ నిధి, కళ్యాణలక్ష్మి పథకాలు పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నాయని తెలిపారు. రాయికల్ మండలంలో పలు రోడ్ల అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయని, త్వరలో పనులు ప్రారంభమవుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు, రమాదేవి, నాయకులు రవీందర్ రావు, కోల శ్రీనివాస్, సురేందర్ నాయక్, కౌన్సిలర్ గంగాధర్, సర్పంచులు కౌన్సిలర్ లు, కో ఆప్షన్ సభ్యులు అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వీణవంక పోలీస్ స్టేషన్ ఎదుట ఇసుక ట్రాక్టర్లపై ప్రత్యేక తనిఖీలు



**వీణవంక, జూన్ 20, (తెలంగాణ వాణి ప్రతినిధి)**
వీణవంక మండలంలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు వీణవంక పోలీస్ స్టేషన్ ఎదుట శనివారం రూరల్ సీఐ పులి వెంకట్ ఎస్ ఐ తిరుపతి ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల పత్రాలు, అనుమతులు, రవాణా నిబంధనలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ పులి వెంకట్ మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుక రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇసుక రవాణా పూర్తిగా అనుమతులు, సంబంధిత పత్రాలతోనే జరగాలని, అక్రమ రవాణాను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. అక్రమ ఇసుక రవాణాను నియంత్రించేందుకు ఇలాంటి ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ఇసుక రవాణా చేసే వాహన యజమానులు, డ్రైవర్లు చట్ట నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ,ఎస్సై ల తో పాటు , పోలీసు సిబ్బంది, ట్రాక్టర్ డ్రైవర్లు, వాహన యజమానులు పాల్గొన్నారు.

## సిద్దిపేట కమిషనరేట్ పరిధిలో రేపటి నుంచి ఆంక్షలు: సీపీ రష్మీ పెరుమాళ్

**సిద్దిపేట, జూన్ 20:(తెలంగాణ వాణి ప్రతినిది)**



సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈ నెల 22వ తేదీ (సోమవారం) ఉదయం 6 గంటల నుండి జూలై 7వ తేదీ ఉదయం 6 గంటల వరకు సిటీ పోలీస్ యాక్ట్ ప్రకారం నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని పోలీస్ కమిషనర్ ఎస్. రష్మీ పెరుమాళ్ ఒక ప్రకటనలో తెలిపారు. ధర్నాలు, ర్యాలీలకు అనుమతి తప్పనిసరి కమిషనటే పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమా వేశాలు నిర్వహించకూడదని సీపీ స్పష్టం చేశారు. ఒకవేళ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాల్సి వస్తే ముందుగా సంబంధిత డివిజన్ ఏసీపీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. బంద్‌ల పేరిట బలవంతంగా దుకాణాలు, కార్యాలయాలను మూసివేయించాలని చూసినా, బెదిరింపులకు గురిచేసినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**డీజే సౌండ్‌పై నిషేధం**

చిన్నపిల్లలు, వృద్ధులు, రోగుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, విద్యార్థుల చదువుకు భంగం కలగకుండా శబ్ద కాలుష్య నియంత్రణ చట్టం ప్రకారం భారీ శబ్దాలు చేసే డీజేల వినియోగంపై నిషేధం విధిస్తున్నట్లు సీపీ తెలిపారు. మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అనుకుంటే సంబంధిత ఏసీపీ అనుమతి పొందాలని సూచించారు. గమనిక: నిబంధనలను ఉల్లంఘించి ధర్నాలు చేసినా, అనుమతి లేకుండా డీజేలు నిర్వహించినా భారతీయ న్యాయ సంహిత (బి.ఎన్. ఎస్), సిటీ పోలీస్ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ రష్మీ పెరుమాళ్ హెచ్చరించారు.

## జూన్ 23న రాష్ట్రవ్యాప్త పాఠశాలల బంద్‌కు ఏబీవీపీ పిలుపు



**ధర్మారం, జూన్ 20 (తెలంగాణ వాణి):**
తెలంగాణ రాష్ట్రంలో జూన్ 23న పాఠశాలల బంద్ నిర్వహిస్తున్నట్లు ఏబీవీపీ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ తెలిపారు. రేషనలైజేషన్ పేరుతో ప్రభుత్వ పాఠశాలలను మూసివేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, కార్పొరేట్ విద్యాసంస్థలకు ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తోందని విమర్శించారు. విద్యాహక్కు చట్టం అమలు చేయడం లేదని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత కొనసాగుతోందన్నారు. ఈ పరిస్థితులకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల బంద్‌కు పిలుపునిచ్చినట్లు తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆకుల వంశీ, రఘు, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## యోగతో మెరుగైనఆరోగ్యం.

### హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముందస్తు యోగా దినోత్సవం



**హుస్నాబాద్ జూన్ 20(తెలంగాణ వాణి ఆర్.సి)**
నిత్య జీవితంలో యోగను ఒక దినచర్యగా అలవర్చు కోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి తెలిపారు. శనివారం నాడు ప్రభుత్వ డిగ్రీ కళాశాల హుస్నాబాద్ నందు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని, జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో విద్యార్థులు, అధ్యాపకులు యోగాసనాలు వేశారు. భారతదేశ ప్రాచీన యోగ అంతర్జాతీయ ఖ్యాతి పొందినదని తెలుపుతూ రోజూ యోగా చేయడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయని యోగ గురువు డాక్టర్ వి. అనిల్ కుమార్ తెలిపారు. యోగ అనేది మనస్సు, శరీరం, శ్వాసలను సమన్వయం చేసే ఒక పురాతన భారతీయ జీవన విధానం అని, ఇది మానసిక శారీరక సమతుల్యతను పెంపొందించే ఒక అద్భుతమైన మార్గం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్ డా. బి. నైనా దేవి, వైస్ ప్రిన్సిపాల్ డా. అనిల్ కుమార్, బాలరాజు, చంద్రమౌళి, అనిత , విజయ, రాజ్యలక్ష్మి, కుమారస్వామి, రమేష్, శ్రీనివాస్, అధ్యాపేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో రైతులు వివక్షకు గురవుతున్నారు: జీవన్ రెడ్డి

**జగిత్యాల, జూన్ 20 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
రైతులకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ఆరోపించారు. జగిత్యాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరంగల్ రైతు డిక్లరేషన్‌లో ప్రకటించిన రూ.2 లక్షల రుణమాఫీ, ధాన్యానికి బోనస్ వంటి హామీలు పూర్తిస్థాయిలో అమలు కాలేదన్నారు.అన్ని రకాల ధాన్యాలకు బోనస్ ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని, రైతు భరోసా, రైతు బీమా, ధాన్యం కొనుగోలు, రుణమాఫీ అమలులో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. యూరియా



కొరత, ధాన్యం కొనుగోలు సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎల్. రమణ మాట్లాడుతూ రైతు వ్యతిరేక విధానాలను బీఆర్ఎస్ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. రైతుల ప్రయోజనాల కోసం పార్టీ పోరాటాలు కొనసాగిస్తుందని తెలిపారు. ప్రభుత్వం రైతుల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని నేతలు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గాజుల రాజేందర్, కల్లేపల్లి దుర్గయ్య, మసర్తి రమేశ్, రాధాకిషన్, మహిపాల్, మల్లేశ్, శీలం సురేందర్, అబ్దుల్ భారీ, రియాజ్ ఖాన్, నేహాల్, రాకేష్ నాయక్, శ్రీధర్, రూప, అనురాధ, తిరుపతి, ఆనంద్ రావు, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## పిచ్చికుక్క స్వైర విహారం.. 11 మందికి గాయాలు

**గాయపడిన వారిని పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**

**జగిత్యాల: జూన్ 20 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పోతారం గ్రామంలో పిచ్చికుక్క స్వైర విహారం చేసి 11 మందికి పైగా గాయపరిచింది. గురువారం రాత్రి జరిగిన ఈ ఘటనతో గ్రామంలో భయాందోళన నెలకొంది. గాయపడిన వారిని స్థానికులు వెంటనే జగిత్యాల జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఆసుపత్రికి చేరుకుని బాధితులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు. బాధితులకు అవసరమైన అన్ని మందులు, వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య వసతులు, మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. గాయపడిన వారందరికీ రేబీస్ వ్యాక్సిన్ అందించినట్లు చెప్పారు. ప్రభుత్వం వీధి కుక్కలకు వ్యాక్సినేషన్‌తో పాటు సంతాన



నియంత్రణ చర్యలు చేపడుతోందని వెల్లడించారు. గ్రామాల్లో సంచరించే అనుమానాస్పద కుక్కల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా చిన్నారులను జాగ్రత్తగా చూసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. గ్రామ ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

## ప్రభుత్వ ఆసుపత్రి వర్కర్లకు రూ.26 వేల కనీస వేతనం ఇవ్వాలి: సీఐటీయూ



**లక్షెట్టిపేట, జూన్ 20 (తెలంగాణ వాణి):**
ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ కార్మికులకు నెలకు రూ.26 వేల కనీస వేతనం చెల్లించాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ ఓ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) డిమాండ్ చేసింది. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు లక్షెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ కృష్ణకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ, పేషంట్ కేర్, శానిటేషన్, సెక్యూరిటీ తదితర ఔట్ సోర్సింగ్ సిబ్బందికి తగిన వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయడం, యజమాని వాటాను ప్రభుత్వం భరించడం, ప్రమాద బీమా, గ్రాట్యుటీ, సెలవులు, యూనిఫామ్‌లు, విశ్రాంతి గదులు వంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ గట్టయ్య, విక్రమ్, శ్రవణ్, బన్నీ, లక్ష్మిస్వరూప, భాగ్య, నాజీమా, రామ శిరీష, హసీనా, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**ఉట్నూర్, జూన్ 20 (తెలంగాణ వాణి):**
ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ మెడికల్, హెల్త్ ఔట్‌సోర్సింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుభాష్ బొంకంటి డిమాండ్ చేశారు. ఉట్నూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలని, ఏజెన్సీ విధానాన్ని రద్దు చేసి ప్రభుత్వం నేరుగా ఉద్యోగులను నిర్వహించాలని కోరారు. ఈపీఎఫ్, ఈఎస్ఐ సకాలంలో చెల్లించడంతో పాటు పారిశుధ్య కార్మికులను ఐఎఫ్ఎంఐఎస్‌లో నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర కార్మిక చట్టాల ప్రకారం కనీస వేతనాలను పెంచి



అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఆత్రం భాను ప్రసాద్‌తో పాటు పలువురు ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో ఆర్టీసీ అవుట్‌సోర్సింగ్ డ్రైవర్ల ఆందోళన



**ఖమ్మం, జూన్ 20 (తెలంగాణ వాణి)**
ఖమ్మం రీజియన్ పరిధిలో పనిచేస్తున్న ఆర్టీసీ అవుట్‌సోర్సింగ్ డ్రైవర్లు వేతనాల చెల్లింపులో జాప్యం, తక్కువ జీతాలపై శనివారం విధులను బహిష్కరించి నిరసన చేపట్టారు. జిల్లాలోని పలు డిపోలకు చెందిన సుమారు 250 మంది డ్రైవర్లు ఆందోళనలో పాల్గొన్నారు. నెల దాటినా కాంట్రాక్టర్ వేతనాలు చెల్లించడం లేదని, ప్రస్తుతం అందుతున్న సుమారు రూ.20 వేల జీతం కుటుంబ పోషణకు సరిపోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న జీవన వ్యయాలను దృష్టిలో ఉంచుకుని కనీసం రూ.22 వేల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. వేతనాల పెంపుపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకునే వరకు తమ ఆందోళన కొనసాగుతుందని హెచ్చరించారు. డ్రైవర్ల విధుల బహిష్కరణతో ఆర్టీసీ సేవలపై ప్రభావం పడే అవకాశం ఉందని, సమస్యను వెంటనే పరిష్కరించాలని కార్మిక సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.

## నీట్ పరీక్షా కేంద్రాల వద్ద ప్రతిష్టాత్మక బందోబస్తు: వరంగల్ సీపీ సన్‌ప్రీత్ సింగ్

**హనుమకొండ, జూన్ 20 (తెలంగాణ వాణి స్టాఫ్ రిపోర్టర్):**



వరంగల్ పోలీస్ కమిషనరేట్ వ్యాప్తంగా ఆదివారం (రేపు) నిర్వహించనున్న 'నీట్' పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ (సీపీ) సన్‌ప్రీత్ సింగ్ అధికారులను ఆదేశించారు. కమిషనరేట్ పరిధిలోని 15 పరీక్షా కేంద్రాల్లో పరీక్షను సజావుగా నిర్వహించేందుకు చేపట్టాల్సిన బందోబస్తుపై శనివారం ఆయన తన క్యాంపు కార్యాలయం నుండి పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, ప్రతి పరీక్షా కేంద్రంలో ఒక ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారి పర్యవేక్షణలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. కేంద్రంలోనికి వచ్చే ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ఎలక్ట్రానిక్ పరికరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ లోపలికి అనుమతించకూడదని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద కేంద్ర బలగాలకు చెందిన సీఆర్‌పీఎఫ్ పోలీసులు సైతం విధులు నిర్వహిస్తారని, కాబట్టి స్థానిక పోలీసులు వారితో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని సూచించారు. పరీక్షాపత్రాలను కేంద్రాలకు తరలించేటప్పుడు, అలాగే పరీక్ష ముగిసిన తర్వాత వాటిని భద్రంగా సేఫ్ హౌస్‌లకు చేర్చే సమయంలో పోలీస్ అధికారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని సీపీ పేర్కొన్నారు. పరీక్ష జరిగే సమయంలో కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించడంతో పాటు, పరీక్షా కేంద్రాల పరిసరాల్లోని జిరాక్స్ సెంటర్లను తప్పనిసరిగా మూసివేయించాలని ఆదేశించారు. నీట్ పరీక్షకు సంబంధించి ఎలాంటి పుకార్లు షికారు చేయకుండా జాగ్రత్త పడాలని, ముఖ్యంగా సోషల్ మీడియాలో వచ్చే కథనాలపై స్టేషన్ హౌస్ ఆఫీసర్లు ప్రత్యేక దృష్టి సారించి నిఘా ఉంచాలని సీపీ సన్‌ప్రీత్ సింగ్ స్పష్టం చేశారు

## ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే.

**జగిత్యాల: జూన్ 20 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
జగిత్యాల మండలం కల్లెడ గ్రామానికి చెందిన రాచకొండ లక్ష్మీ ఎల్లయ్య దంపతుల ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశ కార్యక్రమానికి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ హాజరై ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించి కానుకగా చీరను అందజేశారు.వెంట సర్పంచ్ గంగోత్రి పరశురామ్ గౌడ్, పాక్స్ చైర్మెన్ సందీప్ రావు,యంపిఓ



రవి బాబు, నాయకులు బాల ముకుందం, నక్కల రవీందర్ రెడ్డి, డైరెక్టర్ గొల్లపల్లి రాజన్న, రమేశ్, అంజి, మంచాల శ్రీనివాస్ సర్పంచులు, నాయకులు,గ్రామ ప్రజలు, యువత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణ, ప్రజా భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి

### ఎస్పీ అశోక్ కుమార్



**జగిత్యాల, జూన్ 20 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
జిల్లాలో నేరాల నియంత్రణ, ప్రజా భద్రత, విజిబుల్ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పోలీసు అధికారులకు సూచించారు. శనివారం జగిత్యాల టౌన్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన కేసుల దర్యాప్తు, పెండింగ్ కేసుల పురోగతి, రికార్డుల నిర్వహణను సమీక్షించారు. ప్రతి కేసును శాస్త్రీయ ఆధారాలతో త్వరితగతిన విచారించాలని, ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. ట్రాఫిక్ నియంత్రణలో సాంకేతికత వినియోగాన్ని పెంచాలని, ప్రమాద ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగాన్ని కచ్చితంగా అమలు చేయాలని, మద్యం సేవించి వాహనాలు నడపడంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. తెలంగాణ పోలీస్ శాఖ చేపడుతున్న "అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ఈ తనిఖీల్లో పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయాన్ని ప్రసాద్ పథకంలో చేర్చాలని వినతి



**కోమురవెల్లి, జూన్ 20 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
ప్రముఖ శైవక్షేత్రమైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి ఆలయాన్ని కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ (గ్రా=ూూూణ) పథకంలో చేర్చాలని కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. శనివారం ఆలయాన్ని సందర్శించిన బీజేపీ జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు, రాజ్య సభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్కు వినతిపత్రం సమర్పించారు. ప్రసాద్ పథకం ద్వారా ఆలయ పరిసర ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు, పర్యాటక రంగ ప్రోత్సాహం మరియు ఆధ్యాత్మిక వారసత్వ పరిరక్షణకు దోహదపడుతుందని తెలిపారు. కొమురవెల్లి దేవస్థానానికి జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొచ్చు ఎల్లయ్య యాదవ్, మల్లం బాలయ్య, జనగాం శ్రీకాంత్, చింతల పరుశరాములు, ఎరుపుల రాజు, ఉప్పల వంశీకృష్ణ, గుండ మహేష్, గొల్లపల్లి శ్రీనివాస్, గోదల నవీన్, శీను చింతల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువ కార్మికుడు మృతి



**మందమర్రి జూన్ 20 (తెలంగాణ వాణి విలేకరి)**
మందమర్రి పట్టణంలో మూడవ జూన్ కు చెందిన కుంభం రాజు (29) గోదా వరిఖనిలో రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురయి చికిత్స పొందు తూ శనివారం మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరా ల ప్రకారం మృతుడు రాజు తన స్నేహితులతో కలిసి విందుకు వెళుతు న్నానని తల్లిదండ్రులకు చెప్పి ద్విచక్ర వాహనంపై గోదావ రిఖనికి వెళ్ళాడని తెలిపారు. మందమర్రి కి తిరిగి వస్తున్న క్రమంలో మేకల వ్యాను ఢీకొనడం తో తీవ్ర గాయాల పాలు అయ్యాడని తెలిపారు. రోడ్డుపై పడి ఉన్న రాజును పోలీసులు గమనించి మందమర్రి లోని కుటుంబ సభ్యులకు ఫోను ద్వారా సమాచారం అందించ గా,కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కరీంనగర్ లోని ప్రైవేట్ ఆస్పత్రి తీసుకువెళ్లగా చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెంది నట్లు తెలిపారు.మృతుడు మందమర్రి ఏరియాలోని కాసిపేట గనిలో జనరల్ అసిస్టెంట్ గా పని చేస్తుం డగా,గనిలో తోటి ఉద్యో గులు రాజు మృతి పట్ల సంతాపం తెలిపారు.ఈ మెరకు గోదావరిఖని పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తు న్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## మరో గొప్ప పురస్కారం అందుకున్న డా"సతీష్ యాదవ్




**వనపర్తి : జూన్ 20, (తెలంగాణ వాణి ప్రతినిధి )**
:తమిళనాడు రాష్ట్రం ఊటీలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏపిజే అబ్దుల్ కలాం లైఫ్ టైమ్ సాధించిన అవార్డ్ ను ఆయన పొందారు.ఉత్తమంగా ఉత్తీర్ణులైన విద్యార్థులను, ర్యాంకర్లను ప్రోత్సహిస్తున్నందుకు గుర్తింపుగా అబ్దుల్ కలాం లైఫ్ టైమ్ అవార్డ్ ను ఇంటర్ నేషనల్ పీస్ కౌన్సిల్ ఆర్గనేషన్ వారు శనివారం ఊటీ లో జరిగిన కార్యక్రమంలో అందజేశారు. పలు విభాగాల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులను సన్మానించి వారిని ప్రోత్సహిస్తున్నందుకు అలాగే తల్లిదండ్రులు లేని పేద విద్యార్థులకు సహాయం చేయడం గుర్తించిన కొందరి రిఫరెన్స్ తో ఈ అవార్డు అందుకున్న డా" సతీష్ యాదవ్ ఇప్పటికే సమాజ సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్ కూడా పొందిన సతీష్ యాదవ్ కు ఈ అవార్డు వచ్చిన సందర్భంగా వనపర్తి ప్రజలకు, మిత్రులకు, పత్రికా, మీడియా మిత్రులకు సతీష్ యాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చీఫ్ జడ్జ్ డాక్టర్ ప్రభు రంగరాజన్, డాక్టర్ జార్జ్ పీటర్, అధ్యక్షుడు డాక్టర్ కిమ్, సి. ఎన్. ఐ. పి. సి సంస్థ కోఆర్డినేటర్స్, ఉమ్మడి పాలమూరు జిల్లా మాజీ రిజిస్టర్ డా" మల్లారెడ్డి ,ఉబ్బలి విశ్వనాథం పాల్గొనడం జరిగింది.

## ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల ప్రతిభను వెలికితీయాలి: ఐటిడిఏ పీవో రాహుల్



**భద్రాచలం/దుమ్ముగూడెం, జూన్ 20 (తెలంగాణ వాణి)**
గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల విద్యతో పాటు కళా, క్రీడా ప్రతిభలను గుర్తించి ప్రోత్సహించాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శనివారం దుమ్ముగూడెం మండలంలోని ఆర్లగూడెం గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన పాఠశాల వసతులు, భోజన నాణ్యత, పాఠ్యపుస్తకాల పంపిణీ, పరిశుభ్రతను పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వర్షాకాల వ్యాధుల నివారణకు చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం చిన్న ఆర్లగూడెం, కొంగవాగు పాఠశాలలను సందర్శించి విద్యార్థుల అభ్యాస స్థాయిని పరిశీలించారు. వ్యాసరచన, క్విజ్‌లు, నాటికలు, క్రీడలు వంటి సృజనాత్మక కార్యక్రమాలను ప్రోత్సహించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి క్రికెట్ ఆడి వారిలో ఉత్సాహం నింపారు.

## దేవరపల్లిలో రూ.1.73 కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



**చర్ల, జూన్ 20 (తెలంగాణ వాణి)**
చర్ల మండలంలోని దేవరపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో రూ.1.73 కోట్ల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, గ్రావెల్ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధికి పునాదిగా నిలుస్తుందని అన్నారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడంతో పాటు వ్యవసాయ ఉత్పత్తుల రవాణా సులభతరం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ,రోడ్లు, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం వంటి రంగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. దేవరపల్లి ప్రజలు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న రహదారి సమస్యకు ఈ పనుల ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చీమలమర్రి మురళి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ నాయుడు, లంక రాజు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చర్ల రాజకీయాల్లో కాంగ్రెస్ హవా పెరుగుతున్న చేరికలు



**చర్ల, జూన్ 20 (తెలంగాణ వాణి)**
చర్ల మండలంలో కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకు ఆదరణ పెరుగుతోందని మరోసారి స్పష్టమైంది. బీఆర్ఎస్‌కు చెందిన మాజీ సోసైటీ చైర్మన్ కొప్పునుడి బాబురావు, సీతపతి రాజు తదితర నాయకులు స్థానిక ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చీమలమర్రి మురళీకృష్ణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ నాయుడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరుతున్నారని తెలిపారు. ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు నాయకత్వంలో చర్ల మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లంకరాజు, మేడబత్తిన వాసు, ఇర్ప వసంత్, బ్రహ్మానందరెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మండలంలో కాంగ్రెస్‌కు పెరుగుతున్న ఆదరణ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# ప్రతి చిన్నారికి ఆరోగ్య భద్రతే లక్ష్యం: కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి, జూన్ 20 (తెలంగాణ వాణి)**
జిల్లాలోని ప్రతి చిన్నారికి ఆరోగ్య భద్రత కల్పించడమే లక్ష్యంగా పల్స్ పోలియో, జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జూన్ 28న పల్స్ పోలియో బూత్ డే, జూన్ 29-30 తేదీల్లో ఇంటింటి సర్వే నిర్వహించి జిల్లాలోని 0-5 సంవత్సరాల వయస్సు గల 62,902 మంది చిన్నారులకు పోలియో చుక్కలు అందించనున్నట్లు తెలిపారు. ఇందుకోసం 381 పోలియో బూత్‌లు, 25 మొబైల్ బృందాలు, 24 ట్రాన్సిట్ పాయింట్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. వలస కూలీలు, మురికివాడలు, నిర్మాణ స్థలాలు, ఇటుక బట్టీలలో నివసించే కుటుంబాల పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అలాగే జూలై 13న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం, జూలై 20న మాప్-అప్ కార్యక్రమం నిర్వహించి 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల 2,27,251 మంది పిల్లలకు అల్బెండాజోల్ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అర్హులైన ఏ ఒక్క చిన్నారి కూడా ఈ కార్యక్రమాలకు దూరం కాకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జిల్లా ఆసుపత్రుల సూపరింటెండెంట్లు డాక్టర్ శ్రీధర్, డాక్టర్ హిమబిందు సింగ్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా బచ్చు వంశీకృష్ణ

- **లయన్స్ క్లబ్ సేవలను మరింత విస్తృత పరుస్తాం**
- **నూతన అధ్యక్షుడు వంశీకృష్ణ**

**వేములవాడ జూన్ 20 (తెలంగాణ వాణి)**
సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ రాజరాజే శ్వర స్వామి వారి క్షేత్రంలోని వేములవాడ లైన్స్ క్లబ్ అధ్యక్షునిగా బచ్చు వంశీకృష్ణను నియమించారు. పట్టణంలోని మున్నూరు కాపు భవనంలో జరిగిన లైన్స్ క్లబ్ సమావేశంలో బచ్చు వంశీకృష్ణను లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా సీనియర్ లయన్ అనంతుల శివప్రసాద్ ప్రకటించారు. వంశీకృష్ణతో పాటునూతనతో పాటు ప్రధాన కార్యదర్శిగా కొమ్మ నటరాజ్,కోశాధికారిగా డాక్టర్ వినయ్ లను నియమించినట్లు ఆయన ప్రకటించారు.వీరితోపాటు 14 మంది డైరెక్టర్లను సైతం




నియమిస్తూ ప్రకటన జారీ చేశారు.అనంతరం నియ మితులైన వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. నూతనంగా ఎన్నికైన బచ్చు వంశీకృష్ణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో లైన్స్ క్లబ్ అధ్యక్షునిగా నియామకానికి సహకరించిన లైన్స్ క్లబ్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సభ్యులందరినీ ఏకతాటిపై తీసుకువచ్చి లైన్స్ క్లబ్ సేవలను మరింత విస్తృత పరుస్తామన్నారు. ప్రజలకు లైన్స్ క్లబ్ సేవలను విరివిగా అందించేందుకు కృషి చేస్తానన్నారు. పర్యావరణ రక్షణ కోసం ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తామన్నారు. క్లబ్బు సభ్యత్వం పెంచేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు డాక్టర్ చీకటి సంతోష్ కుమార్, తీగల వెంకటేశ్వరరావు, రాపెల్లి శ్రీధర్,మారం కుమార్, డాక్టర్ ఆనంద్ రెడ్డి,నగుబోతు రవీందర్, రాజేందర్,మోటూరి శ్రీనివాస్,జమీల్ అహ్మద్ లతోపాటు సీనియర్ జర్నలిస్టులు,న్యాయ వాదులు,పెద్ద సంఖ్యలో లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు సమన్వ యంతో కృషి చేయాలి

- **కలెక్టర్ చిత్రా మిశ్రా**
- **రోడ్లపై వర్షపు నీరు నిల్వ కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలి**




**కరీంనగర్:జూన్ 20 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందు లు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచిం చారు.శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వ హించిన జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు.ఈ సమావేశానికి పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, ఆర్అండ్‌బీ శాఖ అధికారు లు,నేషనల్ హైవే అథారిటీ ప్రతినిధులు,రవాణా శాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు తదితరులు హాజరయ్యారు. రోడ్డు భద్రతా కమిటీ చైర్‌పర్సన్‌గా కలెక్టర్ మాట్లాడుతూ,రోడ్డు ప్రమాదా ల నివారణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని,ప్రమా దకర ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక కార్యాచరణ చేపట్టా లని ఆదేశించారు. జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న బ్లాక్‌స్పాట్లను గుర్తించి,అక్కడ స్పీడ్ బ్రేకర్లు, రిఫ్లెక్టర్లు,హెచ్చరిక బోర్డులు, రోడ్డు మార్కింగ్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. వర్షాకాలంలో వరద నీరు నిలిచే రహదారులపై ప్రత్యేక దృష్టి సారించి,నీటి పారుదల వ్యవస్థలను మెరుగుపరచా లని పేర్కొన్నారు.రోడ్లపై ఏర్పడిన గుంతలను యుద్ధ ప్రాతిపదికన పూడ్చివేసి, దెబ్బతిన్న రహదారులను వెంటనే మరమ్మతు చేయా లని అధికారులను ఆదేశించా రు.వాహనదారులకు స్పష్టం గా కనిపించేలా ప్రమాదకర మలుపులు,కల్వర్టులు,వంతె నల వద్ద ప్రతిబింబించే హెచ్చ రిక బోర్డులు ఏర్పాటు చేయా లని,కల్వర్టులకు పసుపు రంగు వేయించి హెచ్చరిక గుర్తులు ఏర్పాటు చేయాలని సూచించారు.కరీంనగర్ నగరంలోని ప్రధాన రహదా రులపై వీధి దీపాల పనితీరు ను ఎప్పటికప్పుడు పరిశీలి స్తూ,వెలుతురు లేని ప్రాంతా ల్లో అదనపు లైటింగ్ సౌక ర్యాలు కల్పించాలని ఆదేశిం చారు.వర్షపు నీరు రోడ్లపై నిల్వ కాకుండా డ్రైనేజీ వ్యవస్థలను శు భ్రపరచడంతో పాటు ముందస్తుచర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. వర్షాకాలంలో ట్రాఫిక్ అంత రాయాలు ఏర్పడకుండా నగరంలో ట్రాఫిక్ క్రమబ ద్ధీకరణకు పోలీసులు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్లాలని సూచించారు. ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలలు,ఆసుపత్రులు,రద్దీ కూడళ్ల వద్ద ట్రాఫిక్ నియం త్రణ చర్యలు మరింత బలోపేతం చేయాలని చెప్పారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ,మానవ తప్పిదాలు,అతివేగం,మద్యం సేవించి వాహనాలు నడప డం,హెల్మెట్ ధరించకపో వడం,సీటుబెల్ట్ విని యోగించకపోవడం వంటి కారణాల వల్లే అధిక శాతం రోడ్డు ప్రమాదాలు జరుగు తున్నాయని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడంతో పాటు నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ పరిధిలో వర్షపు నీరు నిలిచే 16 ప్రాంతాలను ఇప్పటికే గుర్తించినట్లు ఆయన వెల్లడించారు.ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు.అలాగే పాఠశాలల పరిసరాల్లో జీబ్రా క్రాసింగ్‌లు,హెచ్చరిక బోర్డులు, వేగ నియంత్రణ సూచికలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.సమావేశంలో ఆర్టీఏ సభ్యుడు పడాల రాహుల్ మాట్లాడుతూ, తీగలగుట్టపల్లి ఆర్ఓబీ వంతెన వద్ద రోడ్డు గుంతల కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని,ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు.జిల్లాలో రోడ్డు ప్రమా దాలను తగ్గించేందుకు సంబంధిత శాఖలు పరస్పర సమన్వ యంతో పనిచేసి, ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొం దించాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశంలో ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్ అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ నేషనల్ హైవేస్ ప్రాజెక్టు డైరెక్టర్ భరద్వాజ్ టౌన్ ఏసిపి వెంకటస్వామి ఆర్ అండ్ బి ఈఈ నరసింహ చారి పలు శాఖల అధికా రులు పాల్గొ న్నారు.

# శ్రమయేవ జయతే



- **కూలీల కష్టాన్ని గుర్తించిన మన్నెంపల్లి సర్పంచ్**
- **ఫిష్‌పాండ్ పనులు పూర్తి కావడంతో భోజనం ఏర్పాటు**
- **పని స్థలంలోనే అందరితో కలిసి భోజనం**

**చేసిన పొన్నం సునీత--అనిల్‌గౌడ్**

**తిమ్మాపూర్:జూన్ 20 (తెలంగాణ వాణి)**
కూలీలతో పని చేయించడం గొప్ప కాదు వారి శ్రమను గుర్తించడం అంతకన్నా గొప్ప శ్రమైక జీవన సౌందర్యంలో ఉన్న ఆనందం ఎందులోనూ ఉండదు.మండుటెండలో రెక్కలు ముక్కలు చేసుకుని, చెమోడ్చి పనులు చేసిన ఉపాధి కూలీల శ్రమను గుర్తించిన మన్నెంపల్లి సర్పంచ్ పొన్నం సునీత-- అనీల్‌గౌడ్ వారికి శనివారం భోజన ఆతిథ్యం ఏర్పాటు చేశారు.గ్రామంలో వంద రోజుల పని చేసి గ్రామానికి ఉపయోగపడే వేపుంట చెరువులో ఫిష్‌పాండ్ తవ్వ కం పనులు పూర్తి చేయడంతో ఉపాధి హామీ కూలీలకు స్థానిక సర్పంచ్ పొన్నం సునీత అనిల్ గౌడ్



భోజనాలు ఏర్పాటు చేశారు.చేపల పెంపకం కోసం కొలను నిర్మా ణం వేగంగా ముగించిన కూలీలను సర్పంచ్ ప్రత్యేకం గా అభినందించారు.వారి కష్టాన్ని గుర్తించి ఈ భోజన కార్యక్రమాన్ని నిర్వహించారు.

**వంద మందికిపైగా పనికి..**
ప్రస్తుతం గ్రామంలో సుమారు వంద మంది కూలీలు ఉపాధి హామీ పథకం కింద వివిధ పనులు చేస్తున్నారు. వారందరికీ సర్పంచ్ భోజనం వడ్డించి,వారితో కలిసి భోజనం చేశారు.వారితో ముచ్చటించారు.కష్టసుఖాలు తెలుసుకున్నారు.ఎండ వేడిమి నుంచి కూలీలు జాగ్రత్తగా ఉండాలని సర్పంచ్ సునీత అనిల్ గౌడ్ సూచించా రు.తగినంత నీరు తాగడం, నీడలో విశ్రాంతి తీసుకోవడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్,పంచాయతీ కార్యదర్శి జైపాల్ రెడ్డి వార్డు సభ్యులు బొజ్జ శ్రీనివాస్ నాయకులు ధరిపెల్లి రమేష్, పార్నాంధీ సంపత్,కోలకని మల్లేష్, కెమెరా రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# రహదారుల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి.. ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**బెజ్జంకి జూన్ 20 (తెలంగాణ వాణి విలేకరి)**
గ్రామీణ ప్రాంతాల్లో రహదా రుల నిర్మాణాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్య నారాయణ తెలిపారు. శనివారం బెజ్జంకి మండలం దేవక్కపల్లి,పోతారం, పెరుకబండ గ్రామాల్లో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి మెరుగైన రహదారులు ఎంతో అవసరమన్నారు.ప్రజలకు రాకపోకల సౌకర్యం కల్పించ డంతో పాటు గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ముఖ్యంగా గ్రామాల మధ్య కనెక్టివిటీ పెంచడంతో అభివృద్ధికి బాట వేయడమే నని ఆయన పేర్కొన్నారు. అందులో భాగంగానే ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో



మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నామని తెలిపారు.నాణ్యత ప్రమాణా లకు అనుగుణంగా పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమాల్లో దేవక్కపల్లి గ్రామ సర్పంచ్ నేరెళ్ల వెంకట లక్ష్మి-రాజయ్య,పోతారం గ్రామ సర్పంచ్ సింగిరెడ్డి రాజేందర్ రెడ్డి,పెరుకుబండ సర్పంచ్ కర్రావుల స్వప్న, ఆయా గ్రామాల పార్టీ ధ్యక్షులు గ్రామశాఖ అధ్యక్షులు పంజాల అజయ్,కె.బాబు, కె.తిరుపతి,బెజ్జంకి వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి,ఏఎంసీ వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డితోపాటు పలువురు సర్పంచులు,పార్టీ గ్రామాధ్య క్షులు,నాయకులు,కార్యకర్త లు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావు వేల కోట్ల అవినీతిపై సాక్ష్యాలతో సీబిఐ, ఈడికి పిర్యాదు చేస్తా

- మాజీ మంత్రి హరీష్ రావు కోట్ల రూపాయల అవినీతి చేసిండని కాగ్ నివేదికలో వెల్లడి
- మాజీ మంత్రి హరీష్ రావు నా పై పెడుతున్న కేసులకు భయపడే ప్రసక్తే లేదు : తిప్పారపు సంపత్

**హుజురాబాద్:జూన్20 (తెలంగాణ వాణి)**




మాజీ మంత్రి హరీష్ రావు పాపాల పుట్ట ఒక్కొక్కటిగా బయటకు తీస్తానని తన అవినీతి గురించి మాట్లాడితే కేసులు పెడుతున్నారని ఆ కేసులకు భయపడే ప్రసక్తి లేదని కాంగ్రెస్ నేత తిప్పారపు సంపత్ స్పష్టం చేశారు.హుజురాబాద్ పట్టణంలో తన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు వేల కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడ్డాడని ఆర్థిక శాఖ మంత్రిగా కాలేశ్వరం ప్రాజెక్ట్ లో వేలకోట్ల రూపాయలు అవినీతి జరిగిందని దానిలో మాజీ మంత్రి హరీష్ రావు వాటా కూడా ఉందని కాగ్ నివేదికతో పాటు జడ్జిస్ పిసి గోష్ కమిషన్ ఒక నివేదిక ఇచ్చింది,వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా వందల కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడ్డాడని దేశంలో అత్యు న్నతమైన సంస్థ అయిన కాగ్ నివేదికలో మాజీ మంత్రి హరీష్ రావు అవినీతికి పాల్పడ్డాడని కాగ్ నివేదిక స్పష్టంగా చేసింది.నీతి మాటల మాజీ మంత్రి హరీష్ రావు వేల కోట్ల రూపాయల అవినీతి ఎలా చేసిండో తన అవినీతి సాక్ష్యాదారలతో సహా అతి త్వరలో సిబిఐ, ఈడికి ఫిర్యాదు చేస్తానని హరీష్ రావు ఆరోగ్య మంత్రి గా 407 కోట్ల రూపాయలు ఎటు వాళ్ళయో వాటికీ ఎలాంటి ఆధారాలు గాని, రికార్డులు గాని,బిల్లులు గాని, ఏవి కూడా లేకపోవడం కాగ్ అధికారులకు చాలా ఆశ్చర్య నికి గురి చేపింది హరీష్ రావు అవినీతి చేశాడని కాగ్ తన నివేదికలో తెలిపింది.ఈ త్రిబుల్ షూటర్ హరీష్ రావు తన అసమర్ధత వళ్ళ వైద్య శాఖలో 56 శాతం వైద్య ఉద్యోగ పోస్టులు భర్తీ చేయలేదు అని తెలిపింది, వైద్యమంత్రిగా ఈ త్రిబుల్ షూటర్ హరీష్ రావు తన హయాంలో వైద్యం పై దేశవ్యాప్తంగా ఇతర రాష్ట్రాలతో తెలంగాణ రాష్ట్రం పోలిస్తే వైద్యరంగం పై చేసిన వ్యయం 11:75 శాతం తక్కువగా ఉందని కాగ్ నివేదికలో పేర్కొంది ఇలాంటి అసమర్ధుడు త్రిబుల్ షూటర్ ఎలా అవుతాడని సూటిగా మాజీ మంత్రి హరీష్ రావును ప్రశ్నిస్తున్నానన్నారు.వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా హరీష్ రావు పనిచేస్తున్నప్పుడు కోట్ల రూపాయలకు హరీష్ రావు కక్కుర్తి పడి వేలకోట్ల రూపా యల భూమి 17 ఎకరాలు ఫార్మాసిటీ పేరుతో ఉచితంగా ఫార్మా కంపెనీలకు ఇవ్వడం వెనుక ఫార్మా కంపెనీ యజ మానిలు కోట్ల రూపాయలు హరీష్ రావుకు ఇవ్వడం జరిగింది ఆ ఫార్మా కంపెనీల నుండి ఆ భూమి ఇప్పుడే ప్రభుత్వం స్మార్ట్ సిటీ కోసం వెనుకకు తీసుకోవడంతో మళ్లీ ఆ ఫార్మా కంపెనీ యజమానులు తన డబ్బులు తనకు ఇవ్వాలని మాజీ వైద్యమంత్రి హరీష్ రావు పై ఒత్తిడి పెంచడంతో మేము అధికారంలోకి వస్తే స్మార్ట్ సిటీని కూలుస్తాం అని హరీష్ రావు మాయ మాటలతో ఫార్మా కంపెనీ యజమాను లను నమ్మించే ప్రయత్నం చేస్తున్నాడు తనకు ధైర్యం ఉంటే తాను ఎలాంటి అవినీతికి పాల్పడకుంటే ప్రజల మధ్య బహిరంగ చర్చకు రావాలని సాక్ష్యాలతో నిరూపిస్తానని కాంగ్రెస్ నేత తిప్పారపు సంపత్ పిలుపునిస్తునని సవాల్ విసిరారు.

# 26వ డివిజన్ సుభాష్ నగర్‌లో రూ.30.50 లక్షల అభివృద్ధి పనులు ప్రారంభం

- సీసీ రోడ్లు,డ్రైన్లు,కల్వ ర్టులకు శంకుస్థాపన చేసిన మేయర్ కోలగాని శ్రీనివాస్.
- డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం:కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్.



**కరీంనగర్:జూన్ 20 (తెలంగాణ వాణి)**

కరీంనగర్ నగరపాలక సంస్థ 26వ డివిజన్ సుభాష్ నగర్‌లో రూ.30.50 లక్షల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు నగర మేయర్ కోలగాని శ్రీనివాస్ స్థానిక కార్పొరేటర్ ఢ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ సంయుక్తంగా శంకుస్థాపన చేశారు.సుభాష్ నగర్ ప్రాంతంలో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్లు,సీసీ డ్రైన్లు,కల్వర్టు నిర్మాణ పనుల ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ 26వ డివిజన్ పరిధిలోని ఆదర్శనగర్, సుభాష్ నగర్,ముదిరాజ్ కాలనీ,బుట్టి రాజారాం కాలనీ తదితర ప్రాంతాల్లో విస్తారంగా ఉన్న రోడ్లు,డ్రైన్లను నూత నంగా నిర్మించి సుందరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి, నగరపాలక సంస్థ నుంచి మరిన్ని నిధులు తీసుకొచ్చి డివిజన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కార్పొరేటర్ వైద్యుల శ్రీదేవి,కో-ఆప్షన్ సభ్యురాలు చిగురు వెంకటమ్మ,వైకుంఠం, మొండయ్య,ఏ మధు, చిరంజీవి,బిట్ల రవి,రమేష్, అనిల్,వెంకటేశ్వర్లు,కనక రాజు,శంకరయ్య సుభానా వైద్య కృష్ణ తిరుపత శ్రీను వెంకటేష్ శ్రావణ్ శివ సంపత్ నారాయణ డివిజన్ పెద్దలు, యువకులు,కాంగ్రెస్ నాయ కులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలకు ప్రభుత్వం పెద్దపీట : మంత్రి వివేక్ వెంకటస్వామి



రామచంద్రాపురం : రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడంలో ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు మరియు భూగర్భ శాస్త్ర శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని రామచంద్రాపురం ఈఎస్ఐ ఆసుపత్రిని ఆయన శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్‌తో కలిసి వార్డులు, చికిత్స విభాగాలు, మౌలిక వసతులు, పారిశుద్ధ్య నిర్వహణ, సిబ్బంది పనితీరును పరిశీలించారు. అనంతరం రోగులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు, చికిత్స విధానం, ఆసుపత్రిలో కల్పిస్తున్న సౌకర్యాల గురించి ఆరా తీశారు.
పేషంట్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు, వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు మరింత నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఆసుపత్రిలో వైద్య సేవల నాణ్యతను మరింత మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్, పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్, ఆసుపత్రి సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణతోనే ఆరోగ్యవంతమైన సమాజం

**గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా**

**హైదరాబాద్:జూన్ 20 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

పర్యావరణ పరిరక్షణ, మానవ ఆరోగ్యం ఒకదానితో ఒకటి విడదీయరాని సంబంధం కలిగి ఉన్నాయని, పర్యావరణ పరిరక్షణతోనే ఆరోగ్యవంత మైన సమాజం నిర్మితం అవుతుందని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అన్నారు. యశోద గ్రూపు ఆఫ్ హాస్పిట ల్స్ హెల్త్ అండ్ ఎన్విరాన్‌మెం ట్ లీడర్‌షిప్ ప్లాట్‌ఫామ్ ఆధ్వర్యంలో హైటెక్ సిటీలో శనివారం నిర్వహించిన "ఇంటర్నేషనల్ హెల్త్ అండ్ ఎన్విరాన్‌మెంట్ లీడర్‌షిప్ కాన్ఫరెన్స్"లో గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రపంచం ప్రస్తుతం ఎదుర్కొం టున్న పర్యావరణ సవాళ్లు కేవలం ప్రకృతికే పరిమితం కాకుండా మానవ ఆరోగ్యంపై కూడా తీవ్ర ప్రభావం చూపు తున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వైద్య రంగం కేవలం వ్యాధుల చికిత్సకే పరిమితం కాకుండా ఆరోగ్యం పర్యావరణం మధ్య ఉన్న సంబంధాలను మరింత లోతుగా అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్యవంతమైన జీవన విధానాల ప్రాముఖ్యతను ప్రపంచానికి చాటిచెప్పడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దూరదృష్టి నాయకత్వం కీలకమైందని గవర్నర్ అన్నారు."మిషన్ లైఫ్" ద్వారా ప్రతి పౌరుడు పర్యావరణ హిత జీవనశైలిని అలవర్చుకోవాలని ప్రధాని పిలుపునిచ్చారని,నీటి సంరక్షణ, విద్యుత్ పొదుపు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం వంటి చర్యలు పర్యా వరణం తో పాటు ఆరోగ్యాన్ని కూడా కాపాడతాయని తెలిపారు. జీ-20 వేదికగా ప్రధానమంత్రి ప్రతిపాదించిన "వన్ ఎర్త్ -- వన్ హెల్త్"భావన నేటి కాలానికి అత్యంత అవసర మైందని గవర్నర్ పేర్కొన్నారు .మానవులు,జంతువులు, పర్యావరణం ఆరోగ్యం పరస్పరం అనుసంధానమై ఉన్నాయని, పర్యావరణాన్ని దెబ్బతీస్తూ ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడం సాధ్యం కాదని అన్నారు. ఆరోగ్య రంగంలో భారత్ విశేష పురోగతి సాధిస్తోందని, ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య బీమా పథకమైన 'ఆయుష్మాన్ భారత్' కోట్లాది మందికి భరోసా కల్పిస్తోందని చెప్పారు. డిజిటల్ హెల్త్ ఎకోసిస్టమ్ విస్తరణ,వైద్య మౌలిక సదుపాయాల అభివృద్ధితో భారత్ ప్రపంచ ఆరోగ్య రంగంలో కీలక కేంద్రంగా ఎదుగుతోందన్నారు. తెలంగాణ,ముఖ్యంగా హైదరాబాద్ నగరం వైద్య విద్య,లైఫ్ సైన్సెస్, అత్యాధునిక పరిశోధనల రంగంలో దేశానికి మార్గదర్శకంగా నిలుస్తోందని గవర్నర్ పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఆరోగ్య సేవలు,వైద్య ఆవిష్కరణలు ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందుతు న్నాయని అన్నారు.యశోద ఆసుపత్రులు వంటి ప్రముఖ వైద్య సంస్థలు కేవలం చికిత్సా కేంద్రాలుగానే కాకుండా పర్యావరణ పరిరక్షణ,ఇంధన సామర్థ్య పెంపు,వ్యర్థాల నిర్వహణ,సామాజిక బాధ్యత వంటి అంశాల్లో ఆదర్శంగా నిలవాలని గవర్నర్ సూచించారు.ఆరోగ్యవంతమైన పౌరులు ,బలమైన వైద్య వ్యవస్థ,సురక్షిత పర్యావరణం సమన్వయంతో ముందుకు సాగినప్పుడే'వికసిత భారత్' లక్ష్యం సాకారమవుతుందని ఆయన అన్నారు.ఈ సదస్సులో జరిగే చర్చలు ఆరోగ్య రంగాన్ని మరింత స్థిరమైన,పర్యావరణహితమైన,భవిష్యత్ అవసరా లకు అనుగుణమైన దిశగా నడిపిస్తాయని గవర్నర్ ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో యశోద గ్రూపు ఆఫ్ హాస్పిటల్స్,ఎన్విరాన్ మెంట్ ప్రతినిధులు పాల్గొ న్నారు.







# 'తెలంగాణ సిద్ధాంతకర్త' ప్రొఫెసర్ జయశంకర్



నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల్లో 'ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్ష'ను రగిలించిన చైతన్యస్ఫూర్తి ప్రొఫెసర్ జయశంకర్.'నీళ్లు,నిధులు, నియామకాలు'అనే ఈ నినాదాన్ని ప్రజల్లోకి విస్తృ తంగా తీసుకెళ్లి తెలంగాణ స్వరాష్ట్ర చైతన్యజ్వాలలను రగిలించిన ధిక్కారస్వరం ఆయన.'తెలంగాణ కేవలం రాజకీయ సమస్య కాదు. సామాజిక,ఆర్థిక,సాంస్కృతిక సమస్య. అన్నింటికి మించి ఆత్మగౌరవ సమస్య'అని ఎలుగెత్తి నినదించిన పోరాట యోధుడు ఆయన.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన పోరాట క్రమంలో అడుగడు గునా ఎన్నో అడ్డంకులు ఎదురైననూ ఆయన వాట న్నింటిని ప్రతిఘటించి ముందుకు సాగిపోయారు తప్ప ఆయన ఏనాడు వెనకడుగు వేయలేదు.'మా వనరులపై మాకు అధికారం కావాలి.మా తెలంగాణ మాగ్గావాలి'అని ప్రొఫెసర్ జయశంకర్ తన జీవిత మంతా అవిశ్రాంతంగా ఉద్యమించారు.
'తెలంగాణ సిద్ధాంతకర్త'గా ప్రాచుర్యం పొందిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 1934 ఆగష్టు 6 నాడు మహాలక్ష్మి, లక్ష్మీకాంత్‌రావు అనే దంపతు లకు రెండవ సంతానంగా జన్మించారు.ఉమ్మడి వరంగల్ జిల్లా ఆత్మకూరు మండలం లోని అక్కంపేట ఆయన స్వగ్రామం.ప్రొఫెసర్ జయ శంకర్ బెనారస్ యూనివర్శిటీ నుంచి ఆర్థిక శాస్త్రంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పట్టా పొంది తదనాంతరం ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పూర్తి చేశారు. తెలంగాణకు జరుగుతున్న అన్యాయాల పట్ల, అసమా నతల పట్ల ప్రొఫెసర్ జయ శంకర్ విద్యార్థి దశ నుండే తీవ్రంగా నినదించారు. ఆయన విద్యార్థి నాయకు డిగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు.ఇడ్లీ - సాంబర్ గో బ్యాక్' అంటూ ఆయన నినదించారు.నాన్ ముల్కీ ఉద్యమంలోనూ ఆయన ప్రముఖపాత్ర పోషించారు. విశాలాంధ్ర ప్రతిపాదనను వ్యతిరేకించి మొదటి ఎస్సార్సీ కమిషన్ ముందు హాజరై 'ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం' ఆకాంక్షను ఆయన ఆనాడే నొక్కి చెప్పారు.
వరంగల్‌లో విప్లవ విద్యార్థి ఉద్యమానికి కేంద్రంగా ఉన్న వరంగల్ లోని చంద్రాకాంత య్య స్మారక కళాశాలకు (సి.కె.ఎం) 1975 నుంచి 1979 వరకు ప్రొఫెసర్ జయశంకర్ ప్రిన్సిపాల్‌గా పనిచేశారు.ఆ ఎమర్జెన్సీ కాలంలో ఆయన అనేక మంది విద్యార్థుల్ని మరియు అధ్యాపకుల్ని నిర్బంధం నుండి కాపాడారు.ప్రొఫెసర్ జయశంకర్ 1979 నుండి 1981 వరకు కాకతీయ విశ్వ విద్యాలయం రిజస్ట్రార్ గాను, 1982 నుంచి 1991 వరకు సీఫెల్ యూనివర్సిటీ రిజి స్ట్రార్ గాను,1991 నుంచి 1994 వరకు సీఫెల్ యూనివ ర్శిటీ వైస్ ఛాన్సలర్ గాను బాధ్యతలు నిర్వహించారు.
1969 లో తెలంగాణ రాష్ట్ర తొలి దశ ఉద్యమానికి మరియు 1996 లో ప్రారంభ మైన తెలంగాణ రాష్ట్ర మలి దశ ఉద్యమానికి ప్రొఫెసర్ జయశంకర్ నాయకత్వం వహించి ముందుండి నడిపారు.1999 లో తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరమ్ ను ఏర్పాటు చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. తెలంగాణ సమస్యలపై పరిశోధన,ప్రచురణలో భాగమైన తెలంగాణ అధ్య యన కేంద్రానికి ఛైర్మన్ గాను ఆయన పనిచేశారు. అసంఘటిత రంగంలోని సంస్థల జాతీయ కమిషన్‌లో సభ్యుడిగాను 2004--2006 వరకు ఆయన కొనసాగారు. తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఏర్పాటులో కె.చంద్రశేఖర రావుకు ప్రొఫెసర్ జయశంకర్ మార్గదర్శకులుగా వ్యవహా రించి తెలంగాణ రాష్ట్ర సాధనకు 'సరికొత్త ఊపిరి'ని అందించారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై నియమించబడ్డ అనేక కమి టీలకు గణాంకాలతో సహా పలు నివేదికలు ఆయన అందించారు.
తెలుగు,ఉర్దూ,హిందీ,ఇంగ్లీ షు భాషల్లో విశేష ప్రావీణ్యం ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ 'ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకత'ను నొక్కి చెప్తూ తెలంగాణ రాష్ట్రం ఒక డిమాండ్ ,వక్రీకరణలు -వాస్త వాలు,తల్లడిల్లుతున్న తెలంగాణ (వ్యాస సంపుటి) తదితర రచనలు చేశారు. ప్రపంచమంతా పరివ్యాప్త మయ్యేలా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకత గురించి ఆయన అనేక వ్యాసాలు రాశారు.అలాగే ఉపన్యాసాల ద్వారా కూడా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పలు జాతీయ,అంతర్జాతీయ వేదికల మీద గళం విప్పారు.
ప్రొఫెసర్ జయశంకర్‌ను అందరూ'తెలంగాణ సిద్ధాంతకర్త'గా భావించేవారు. కాని 'నన్ను ఎప్పుడూ నేను సిద్ధాంతకర్తగాను భావించు కోలేదు.నేను తెలంగాణ సిద్ధాంతకర్తను కాను.నన్ను ఆ విధంగా సంభోదించకండి'అని ఆయన అనేక సందర్భాల్లో పేర్కొన్ననూ ఆయన జనం నోళ్లలో తెలంగాణ సిద్ధాంత కర్త'గా ప్రతిధ్వనిస్తూనే ఉన్నారు.'ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కళ్లారా చూసిన తర్వాతే చనిపోవాలి' అని ప్రొఫెసర్ జయశంకర్ తన సన్నిహితుల వద్ద తరచుగా ప్రస్తావించేవారు. కాని ఆయన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భా వం కాకముందే 2011 జూన్ 21 నాడు మరణించారు.తన జీవితాన్ని యావత్ తెలంగా ణ ప్రజానీకం కోసం అంకితం చేసి ఆజన్మ బ్రహ్మచారిగా జీవించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం కోసం తుదిశ్వాస విడిచేవరకు ఉద్యమించిన ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర చరిత్రలో మహోజ్వలంగా వెలుగొందుతూనే ఉన్నారు. అంతే కాకుండా అనేక ప్రజాస్వామిక ఉద్యమాలకు ఆయన ఒక 'దారిదీపం'లా ప్రభవిస్తున్నారు.అంతిమంగా ప్రగతిశీల తెలంగాణ ప్రజా నీకం భౌగోళిక తెలంగాణాని బద్దలు కొట్టి 'ప్రజాస్వామిక తెలంగాణ'ని సాకారం చేసే దిశగా ఉద్యమించడమే ఆయనకు అందించే నిజమైన నివాళి కాగలదు.

**(జూన్ 21 ప్రొఫెసర్ జయశంకర్ 15 వ వర్ధంతి)**
**జె.జె.సి.పి.బాబూరావు**
**రీసెర్చ్ స్కాలర్**
**సెల్: 94933 19690**



# యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకోవాలి:గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా

**హైదరాబాద్:జూన్ 20 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

యోగా కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదని,శరీరం-మనసు-ఆత్మల సమన్వయానికి దోహదపడే సమగ్ర జీవన విధానమని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించు కుని కేంద్ర బొగ్గు,గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి ఆధ్వ ర్యంలో శనివారం సికింద్రా బాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వ హించిన 24 గంటల కౌంట్ డౌన్ కార్యక్రమానికి గవర్నర్ ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ,మానసిక ఒత్తిళ్లు,వేగవంతమైన జీవనశైలితో కూడిన ప్రస్తుత కాలంలో యోగా ప్రతి ఒక్కరికీ అంతర్గత ప్రశాంతత,క్రమ శిక్షణ,సానుకూల శక్తిని అందిస్తుందని పేర్కొన్నారు. యోగా భారతీయ సనాతన జ్ఞాన సంపదకు ప్రతీకగా నిలిచి,నేడు ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య చైతన్యానికి మార్గ దర్శకంగా మారిందన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ప్రపంచవ్యాప్త గుర్తింపు తీసుకురావడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక పాత్ర పోషించారని గవర్నర్ కొనియాడారు. 2014లో ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో 177 దేశాల మద్దతుతో జూన్ 21ను అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించడం భారతదేశానికి గర్వకారణ మని చెప్పారు.భారతీయుల ప్రాచీన వారసత్వమైన యోగా నేడు ప్రపంచానికి ఆరోగ్యం,మానసిక సమతు ల్యత సందేశాన్ని అందిస్తోం దని పేర్కొన్నారు.యోగాను కేవలం ఒక రోజు కార్యక్రమం గా కాకుండా,ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. దేశంలోని ప్రతి పౌరుడు శారీరకంగా,మానసికంగా దృఢంగా ఉన్నప్పుడే ఆరోగ్యవంతమైన,సమృద్ధి చెందిన,ఆత్మనిర్భర్ భారత నిర్మాణం సాధ్యమవుతుందని గవర్నర్ అన్నారు."యోగతో ఆరోగ్యం,యోగతో సమతు ల్యత,యోగతో ఆత్మబలం" అనే సందేశాన్ని ప్రజలు ఆచరణలో పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు,మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, రాజ్యసభ సభ్యులు డా.కె. లక్ష్మణ్,విజయేంద్ర ప్రసాద్, ఎంపీ ఈటల రాజేందర్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు,బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి,ఎమ్మెల్సీలు మల్క కొమరయ్య,అంజిరెడ్డి, ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, రాకేష్ రెడ్డి,ధన్‌పాల్ సూర్య నారాయణ,సినీ నటి పాయల్ రాధాకృష్ణ,సినీ హీరో నవీన్ పొలిశెట్టి,నటి డింపుల్ పలువురు ఐఏఎస్,ఐపీఎస్ అధికారులు,యోగ గురు వులు,యోగ సాధకులు ప్రజా ప్రతినిధులు,యువతీ యువకులు,పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.










# సమగ్ర పంటల విధానమే పరిష్కారం!

దేశంలో పంటల విధానంపై సమగ్రత లోపించింది. రైతులు తమకు తోచిన పంటలు వేస్తున్నారు. ధరల కోసం దేబురిస్తున్నారు. ప్రభుత్వాలు వీలైనంత మేరకు కొంటున్నాయి. వీలుకాకపోతే చేతులెత్తేస్తున్నాయి. ముఖ్యంగా వరి, జొన్న, మక్కజొన్నలనే పండించడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇప్పటికే దేశంలో ధాన్యం బాగా పోగయ్యింది. డిమాండ్ ఉన్న పంటలు వేయడం, సేంద్రియం వైపు మళ్లడంలో రైతులు ఇప్పటికీ వెనకడుగు వేస్తున్నారు. దీంతో సంప్రదాయ వరి పండిస్తూ చేతులు కాల్చుకుంటున్నారు. ఈ విధానం ముందుగా పోవాలి. ప్రభుత్వాలు కూడా రైతులను చైతన్యం చేయడం లేదా, ఫలానా పంటలు వేయండి అని చెప్పడం లేదు. తెలంగాణ రైతుల పరిస్థితి తీసుకుంటే ఇదే అర్థం అవుతోంది. సన్నాలు పండించిన వారికి గిట్టుబాటు ధరలు వస్తున్నాయి. మద్దతు ధరలను మించి కొంటున్నారు. తాజాగా మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మార్కెట్ యార్డులో సన్న వడ్లకు డిమాండ్ పెరిగింది. వరుసగా రెండ్రోజుల నుంచి 3వేలకు పైగానే మద్దతు ధరలు దక్కుతున్నాయి. ప్రభుత్వం కూడా సన్నాలు పండించాలని, ఏడు రకాలను తాజాగా గుర్తించింది. కానీ మండలాల వారిగా రైతులతో మాట్లాడి వారిని ఒప్పించి, రైతుల పంటల విధానంలో మార్పులు తీసుకుని రావాల్సి ఉంది. ఇవన్నీ ఒక ఎత్తయితే కేంద్రం కూడా ధాన్యం మొత్తాన్ని కొనడానికి ముందుకు రావడం లేదు. టార్గెట్లు విధించి, ఆమేరకు ధాన్యం సేకరణకు రాష్ట్ర ప్రభుత్వాలకు చెబుతోంది. గతంలో బిఆర్ఎస్ అధికారంలో ఉండగా ఇలాగే జరిగింది. ఢిల్లీలో కూడా బిఆర్ఎస్ అధినేత, ఆనాటి సిఎం కెసిఆర్ ధర్నాకు దిగారు. అయినా నేటికీ మార్పు రాలేదు. అందువల్ల రాష్ట్రాలు తమకుతాముగా సమగ్ర పంటల విధానం అమలు చేయాలి. కేవలం ఉచిత విద్యుత్, రైతుభరోసా డబ్బులు వేస్తే సరిపోదు. ఏ పంటలు వేయాలో, వాటికి మార్కెటింగ్ ఎలా ఉంటుందో తెలియచేయాలి. ప్రభుత్వాల జోక్యం లేకుండానే రైతులు పంటలు అమ్ముకునే పరిస్థితిని తీసుకుని రావాలి. ఇక విషయానికి వస్తే ఖరీఫ్ ముంచుకొస్తున్న వేళ రబీ పంటల కొనుగోళ్లు ఇంకా సాగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో పంటల కొనుగోళ్లపై కాంగ్రెస్ సర్కార్ చేతులెత్తేసింది. రైతులు పండించిన చివరి గింజ వరకు కొంటామంటూ చెబుతూ వచ్చిన మంత్రులు, ఇప్పుడు ఊహించని రీతిలో ప్రకటన చేశారు. ధాన్యం, మక్కజొన్న, జొన్న, కందులు, పెసర్లు.. ఇలా పంట ఏదైనా సరే ఇక రాష్ట్ర ప్రభుత్వం తరఫున పంటలు కొనుగోలు చేసే ప్రసక్తే లేదని తేల్చి చెప్పింది. కేంద్ర ప్రభుత్వం ఎంత కొనాలని చెబితే అంతే కొంటామని, అంతకుమించి గింజ కూడా ఎక్కువ కొనేది లేదని స్పష్టంచేసింది. గురువారం సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఇన్‌ఫార్మల్ క్యాబినెట్ సమావేశంలో పంటల కొనుగోళ్లపై సంచలన నిర్ణయం తీసుకున్నది. ధాన్యం, మక్కలు, జొన్నలు, కందులు, పెసర్లు ఇలా పంటల కొనుగోళ్ల బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపైకి నెట్టేసింది. రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే ఏ పంటనైనా సరే కేంద్రం నిర్దేశించిన కోటా మేరకే కొనుగోలు చేస్తామని మంత్రి ఉత్తమ్ మీడియాకు చెప్పారు. పంటలకు మద్దతు ధరను కేంద్రమే నిర్ణయిస్తుంది కాబట్టి.. పంటల కొనుగోలు బాధ్యత కూడా కేంద్ర ప్రభుత్వానిదేనని అన్నారు. మంత్రి వ్యాఖ్యల నేపథ్యంలో ఇకపై రైతులు పండించిన పంటలను కొనుగోలు చేయబోదనేది సుస్పష్టం. కేంద్రం కొనుగోలు చేస్తామని చెప్పిన పంటలను, కేంద్రం ఇచ్చిన కోటా మేరకే ఇక్కడ కేంద్రం ఇచ్చిన డబ్బులతో రైతుల నుంచి సేకరించి కేంద్రానికి అందిస్తుంది. అంతేగానీ ఒకవేళ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన కోటాకు మించి పంటలు ఉత్పత్తి అయితే ఆ పంటలను రాష్ట్ర ప్రభుత్వం తన సొంత నిధులతో కొనుగోలు చేయబోదు. పంటల కొనుగోళ్లలో కేంద్రం కోటా పూర్తికాగానే ఆ కేంద్రాలను మూసివేస్తుంది. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యంతో పాటు ఇతర పంటలు ఉన్నా ఇక నుంచి ప్రభుత్వం పట్టించుకోదు. మొత్తంగా ఇదే విషయం అర్థం అవుతోంది. ఇలాంటి సమయంలో ఏం చేయాలన్నది కూడా ప్రభుత్వం ప్రకటించాలి. ఎంతమేరకు వరి వేయాలో, అదికూడా ఏ రకం వేయాలో రైతులకు చెప్పాలి. ఏయే జిల్లాల్లో వరి వేయాలో, వేయకూడదో కూడా నిర్ణయించాలి. నిజానికి ధాన్యం సేకరణ బాధ్యత కేంద్రానిదే. కేంద్రం ఆదేశాల మేరకే రాష్ట్రాలు ధాన్యం సేకరణ చేసి, ఎఫ్‌సిఐకి అప్పగిస్తుంది. ఈ క్రమంలో ÷ాష్ట్రంలోని వివిధ పంటలను కేంద్ర ప్రభుత్వం కొంత మేరకే కొనుగోలు చేస్తుంది. ఉత్పత్తి అయిన ధాన్యంలో మూడో వంతు మాత్రమే కొంటుంది. ఇక పెసర్లు, కందులు, జొన్నలు, సన్‌ఫ్లవర్, సోయాబీన్ వంటి పంటలను మొత్తం ఉత్పత్తిలో 25శాతం మాత్రమే కొనుగోలు చేస్తుంది. ఒకవేళ కేంద్ర ప్రభుత్వానికి అవసరముండి, పంట ఎక్కువగా ఉంటే మరో 5–10శాతం వరకు కొనుగోలుకు అనుమతి ఇస్తుంది. ఒత్తిడి తెచ్చినర రాష్ట్రాలకే ఈ వెసులబాటు ఉ ంటుంది. ఇకపోతే కేంద్ర ప్రభుత్వం.. మక్కలను మాత్రం అసలే కొనుగోలు చేయదు. ఎంత ఉత్పత్తి అయినా సరే ఒక్క గింజ కూడా కొనుగోలు చేయదు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం తన కోటా కింద కొనుగోలు చేయగా మిగిలిన పంటలను కొనుగోలు చేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదే. కేంద్రం తన కోటా మేరకు కొనుగోలు చేసిన తర్వాత మిగిలిన పంట ఉత్పత్తులను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు నిరాకరిస్తే రైతులు ఏం కావాలన్నది ఆలోచన చేయాలి. అందువల్ల పంటల విధానం అమల్లోకి రావాలి. ఏయే పంటలు వేయాలో, ఎంత విస్తీర్ణంలో వేయాలో ప్రభుత్వం నిర్ణయించాలి. అందుకు తగ్గట్లుగా ఎరువుల,విత్తనాలు సరఫరాచేసి, ఆయా పంటలనే ప్రోత్సహించడం ద్వారా సంక్షోభాన్ని అధిగమించవచ్చు.

# మళ్లీ రగిలిన పశ్చిమాసియా



## లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు

## కాల్పుల విరమణకు ఎదురుదెబ్బ

## శాంతి చర్చలపై అనిశ్చితి

**బీరూట్, జూన్ 20** ఇరాన్–అమెరికా మధ్య ఇటీవల కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చిన కొద్ది గంటల్లోనే పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు తలెత్తాయి. దక్షిణ లెబనాన్ ప్రాంతాలపై ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో కనీసం 16 మంది మరణించినట్లు లెబనాన్ ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. దీంతో ప్రాంతీయ పరిస్థితులు మరోసారి ఆందోళనకరంగా మారాయి. దక్షిణ లెబనాన్‌లోని పలు ప్రాంతాలపై దాడులు కొనసాగుతున్నట్లు ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. మరోవైపు హెజ్బొల్లా కూడా ఆ ప్రాంతంలో తీవ్ర ఘర్షణలు జరుగుతున్నాయని పేర్కొంది. కాల్పుల విరమణ ఒప్పందం అమలులోకి వచ్చిన వెంటనే ఈ పరిణామాలు చోటుచేసుకోవడం అంతర్జాతీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇరాన్––అమెరికా మధ్య కుదిరిన తాజా అవగాహన ప్రకారం లెబనాన్‌తో పాటు సంబంధిత ప్రాంతాల్లో సైనిక చర్యలు నిలిపివేయాల్సి ఉంది. అలాగే లెబనాన్ సార్వభౌమాధికారాన్ని గౌరవించాల్సిన బాధ్యత అన్ని పక్షాలపై ఉంటుంది. అయితే తాజా దాడులతో ఆ ఒప్పంద భవిష్యత్తుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు మాత్రం హెజ్బొల్లా నుంచి ముప్పు పూర్తిగా తొలగే వరకు సైనిక చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. భద్రతా అంశాల్లో ఎలాంటి రాజీ ఉండదని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు ప్రాంతీయ ఉద్రిక్తతలను మరింత పెంచే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరోవైపు స్విట్జర్లాండ్‌లో జరగాల్సిన ఇరాన్––అమెరికా తదుపరి చర్చలు వాయిదా పడ్డాయి. శాశ్వత శాంతి ఒప్పందంపై చర్చించేందుకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అమెరికా ఉ పాధ్యక్షుడు జేడీ వాన్స్ కూడా తన స్విట్జర్లాండ్ పర్యటనను వాయిదా వేసుకున్నారు. అధికారికంగా సాంకేతిక కారణాలనే చెబుతున్నప్పటికీ, తాజా పరిణామాల ప్రభావమే దీనికి కారణమని అంతర్జాతీయ వర్గాలు భావిస్తున్నాయి. ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్ మధ్య కుదిరిన అవగాహన ఒప్పందంతో పశ్చిమాసియాలో శాంతి నెలకొంటుందన్న ఆశలు వ్యక్తమయ్యాయి. అయితే లెబనాన్‌లో కొనసాగుతున్న తాజా దాడులు ఆ ఆశలకు గండికొట్టాయి. పరిస్థితులు మరింత దిగజారితే ప్రాంతీయ స్థిరత్వంతో పాటు శాంతి ప్రయత్నాలపై కూడా తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

# నీట్ పరీక్షకు అత్యాచార నిందితుడికి బెయిల్

- నాలుగు రోజుల తాత్కాలిక అనుమతి
- పరీక్ష రాసేందుకు కోర్టు అవకాశం
- కఠిన షరతులతో మంజూరు

**ముంబై, జూన్ 20** అత్యాచారం కేసులో నిందితుడిగా ఉన్న 18 ఏళ్ల యువకుడికి నీట్ ప్రవేశ పరీక్ష రాసేందుకు ముంబై ప్రత్యేక పోక్సో న్యాయస్థానం నాలుగు రోజుల తాత్కాలిక బెయిల్ మంజూరు చేసింది. జూన్ 21న జరగనున్న నీట్ పునఃపరీక్షకు హాజరయ్యే అవకాశం కల్పిస్తూ న్యాయస్థానం ఈ నిర్ణయం తీసుకుంది. జూన్ 18 నుంచి 21 వరకు బెయిల్‌పై విడుదల చేసి, జూన్ 22 మధ్యాహ్నం 2 గంటలలోపు తిరిగి జైలులో లొంగిపోవాలని ఆదేశించింది. ప్రస్తుతం నవీ ముంబైలోని తలోజా కేంద్ర కారాగారంలో ఉన్న ఈ యువకుడిపై భారతీయ న్యాయ సంహిత కింద అత్యాచారం కేసుతో పాటు చిన్నారుల రక్షణ చట్టంలోని పలు నిబంధనల కింద అభియోగాలు నమోదయ్యాయి. బెయిల్ అభ్యర్థనపై విచారణ సందర్భంగా బాధితురాలు తనకు ఎలాంటి అభ్యంతరం లేదని న్యాయస్థానానికి తెలియజేసింది. అయితే తనను లేదా తన కుటుంబ సభ్యులను ఎట్టి పరిస్థితుల్లోనూ బెదిరించకూడదని షరతు విధించాలని కోరింది. నిందితుడి తరఫు న్యాయవాది వాదిస్తూ, విద్యను కొనసాగించే అవకాశం కల్పించడం పునరావాస ప్రక్రియలో భాగమని తెలిపారు. వైద్య విద్య ప్రవేశ పరీక్షకు హాజరయ్యేందుకు యువకుడికి అవకాశం ఇవ్వాలని కోరారు. పరీక్షకు సిద్ధమయ్యేందుకు కొంత సమయం అవసరమని, పోలీసుల భద్రత మధ్య పరీక్ష రాయాల్సి వస్తే మానసికంగా ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని వివరించారు. మరోవైపు ప్రభుత్వ తరఫు న్యాయవాది ఈ అభ్యర్థనను తీవ్రంగా వ్యతిరేకించారు. నిందితుడిపై ఉన్న ఆరోపణలు అత్యంత తీవ్రమైనవని పేర్కొన్నారు. అవసరమైతే ఒక్కరోజు మాత్రమే పోలీసుల పర్యవేక్షణలో పరీక్ష రాసేందుకు అనుమతించాలని సూచించారు. అయితే పూర్తి స్థాయి తాత్కాలిక బెయిల్ ఇవ్వడాన్ని వ్యతిరేకించారు. ఇరుపక్షాల వాదనలు విన్న ప్రత్యేక న్యాయమూర్తి ఎస్.ఆర్. శర్మ, నిందితుడి ఉన్నత పాఠశాల అర్హత పత్రం, నీట్ ప్రవేశ పత్రాన్ని పరిశీలించారు. విద్యా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తాత్కాలిక బెయిల్ ఇవ్వడానికి తగిన కారణాలు ఉన్నాయని అభిప్రాయపడ్డారు. అభియోగ పక్షం వ్యక్తం చేసిన ఆందోళనలను కఠినమైన షరతుల ద్వారా పరిష్కరించవచ్చని పేర్కొన్నారు. బెయిల్ మంజూరు చేస్తూ న్యాయస్థానం పలు నిబంధనలు విధించింది. బాధితురాలిని ఎట్టి పరిస్థితుల్లోనూ సంప్రదించకూడదని, సాక్ష్యాలను ప్రభావితం చేయకూడదని, కేసుకు సంబంధించిన ఎవరినీ ప్రలోభపెట్టడం లేదా బెదిరించడం చేయకూడదని స్పష్టం చేసింది. అలాగే నీట్ పరీక్ష రాసినట్లు ధ్రువీకరణ పత్రాలను జైలులో లొంగిపోయే సమయంలో సమర్పించాలని ఆదేశించింది. రూ.50 వేల పూచీకత్తుతో ఈ తాత్కాలిక బెయిల్ మంజూరు చేసింది.







# పాత అడ్మిట్ కార్డులు చెల్లవు

## వాట్సాప్ ద్వారా సచారం తెలుసుకునే వీలు

## నీట్ విద్యార్థులకు ఎన్‌టిఏ కీలక సమాచారం



**న్యూఢిల్లీ, జూన్ 20** నీట్ అడ్మిట్ కార్డులపై ఎన్‌టీఏ కీలక ప్రకటన చేసింది. అడ్మిట్ కార్డులను ఇప్పటికే డౌన్‌లోడ్ చేసుకున్నవారు మళ్లీ చేసుకోవాల్సిన అవసరం లేదని తెలిపింది. కొత్త అడ్మిట్ కార్డులను ఇంకా డౌన్‌లోడ్ చేసుకోని విద్యార్థుల కోసం ఎన్‌టీఏ నుంచి ఎస్‌ఎమ్‌ఎస్, ఈ–మెయిల్, వాట్సాప్ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించింది. మే 3 నాటి పాత అడ్మిట్ కార్డులు ఇకపై చెల్లవని స్పష్టం చేసింది. కొత్త అడ్మిట్ కార్డ్‌లను అధికారిక వెబ్‌సైట్ నుంచి మాత్రమే డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించింది. పలువురు విద్యార్థుల కోరిక మేరకు వారు కోరిన నగరాల్లో కొత్త పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపింది. నీట్ 2026 అభ్యర్థుల కోసం ఎన్‌టీఏ వాట్సాప్ సేవలను అందుబాటులోకి తెచ్చింది. జూన్ 21 ఆదివారం జరగబోయే నీట్ రీ–ఎగ్జామినేషన్ సమాచారం ఇకపై నేరుగా వాట్సాప్ ద్వారా అభ్యర్థులకు అందనుంది. 91- 78279 80287 నంబర్ నుంచి మాత్రమే అధికారిక సమాచారం వస్తుందని ఎన్‌టీఏ వెల్లడించింది. బ్లూ టిక్ లేని నంబర్ల నుంచి వచ్చే మెసేజ్‌లను నమ్మవద్దని విద్యార్థులను హెచ్చరించింది.

# రాహుల్‌కు ప్రధాని శుభాకాంక్షలు



- జన్మదినం సందర్భంగా సందేశం
- ప్రముఖుల నుంచి అభినందనల వెల్లువ
- ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్ష

**న్యూఢిల్లీ, జూన్ 20** : పార్లమెంట్ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. రాహుల్ గాంధీ ఆయురారోగ్యాలతో దీర్ఘకాలం జీవించాలని ఆకాంక్షిస్తూ సామాజిక మాధ్యమ వేదికలో సందేశం విడుదల చేశారు. దేశ ప్రజల సేవలో మరింత కాలం కొనసాగాలని కోరుకున్నారు. నేడు 56వ ఏటలోకి అడుగుపెట్టిన రాహుల్ గాంధీకి దేశవ్యాప్తంగా అభినందనలు వెల్లువెత్తాయి. వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శుభాకాంక్షలు తెలియజేశారు. పలు ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, పేదలకు ఆహార పంపిణీ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతి, సామాజిక న్యాయం కోసం ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల కోసం సాగిస్తున్న పోరాటం మరింత విజయవంతం కావాలని ఆకాంక్షించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా రాహుల్ గాంధీకి అభినందనలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన పాత్ర మరింత విస్తరించాలని, దేశ ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు రాష్ట్ర, జాతీయ స్థాయి నాయకులు కూడా తమ సందేశాలను వెల్లడించారు. రాహుల్ గాంధీ 1970 జూన్ 19న ఢిల్లీలోని హోలీ ఫ్యామిలీ ఆసుపత్రిలో జన్మించారు. మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ, మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ కుటుంబ వారసుడిగా రాజకీయాల్లో ప్రవేశించిన ఆయన, కాంగ్రెస్ పార్టీ అగ్రనేతగా ఎదిగారు. ప్రస్తుతం లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడిగా కొనసాగుతున్న రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా పాదయాత్రలు, ప్రజా కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేరువయ్యారు. ఆయన జన్మదినం సందర్భంగా దేశ నలుమూలల నుంచి అభినందనలు వెల్లువెత్తుతుండగా, ప్రజాసేవలో మరింత కాలం కొనసాగాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు.

# యాప్‌లపై టెక్ నిపుణులేమంటున్నారంటే..?!



దేశ భద్రత పేరుతో పౌరుల వ్యక్తిగత స్వేచ్ఛకు కేంద్ర ప్రభుత్వం భంగం కలిగిస్తోందా?! ఎందుకంటే పార్లమెంటు సమావేశాల సందర్భంగా మోడీ సర్కార్ సంచార్ సాథీ యాప్‌ను ప్రవేశపెట్టేందుకు ప్రయత్నించింది. అయితే ప్రతిపక్షాల నిరసనలతో ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నట్టు ప్రకటించింది. ఇదే కాదు.. నవంబర్ 24 కేంద్రం డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ (డిపిడిపి) చట్టం 2023లో నోటిఫై చేసిన నిబంధనలు పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించేలా ఉన్నాయని జర్నలిస్టు సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇటీవల కాలంలో కేంద్రం అమలు చేయాలనుకున్న ఈ విధానాలు పూర్తిగా సమాచారానికి సంబంధించినవే కావడం గమనార్హం.

కేంద్రం తేవాలని ప్రయత్నించిన సంచార్ సాథీ యాప్ ద్వారా పౌరుల వ్యక్తిగత స్వేచ్ఛకు ముప్పు వాటిల్లుతుందనేది బహిరంగ సత్యం. అయితే దీనిపై కేంద్రం చెబుతున్న మాటలు మరోలా ఉన్నాయి. పొరపాటున పోగట్టుకున్న లేదా దొంగిలించిన స్మార్ట్‌ఫోన్‌లను బ్లాక్ చేయడానికి, వాటిని ట్రాక్ చేయడానికి ఈ సంచార్ సాథీ యాప్ ఉపయోగపడుతుందని.. అందుకే ఈ యాప్‌ని తేవడానికి ప్రయత్నించినట్లు కేంద్రం చెప్పింది. అయితే అసలు ఈ యాప్‌పై టెక్ నిపుణులు ఏమంటున్నారంటే.. ప్రస్తుత కాలంలో స్మార్ట్‌ఫోన్లు ప్రతి ఒక్కరి జీవితంలో భాగమైపోయాయి. ఇవి వ్యక్తిగత విషయాలను చాలా గోప్యంగా ఉంచుతాయి. అందుకే..స్నేహితులకు, కుటుంబ సభ్యులకు, సన్నిహితులకు చెప్పుకోలేని సమాచారాన్ని కూడా ఇవి భద్రంగా ఉంచుతాయి. అసలు చాలామంది వినియోగదారులకు తమ ఫోన్లలో ఇలాంటి యాప్ ఒకటి ఉందని వారికి తెలియకపోవచ్చు. కొద్దిమంది మాత్రమే ఫోన్లలో ఈ యాప్ గురించి శోధించి.. తొలగించడానికి ప్రయత్నిస్తారు.

ఈ యాప్ వల్ల జరిగే ప్రయోజనం కంటే.. వినియోగదారులకు నష్టమే ఎక్కువ జరుగుతుంది. ఈ యాప్ ద్వారా వ్యక్తిగత డేటాను సులభంగా పొందవచ్చు. కాల్ లాగ్‌లు, పరిచయాలు, మీరు ఎక్కడున్నది? మీ చరిత్ర, మీరు మాత్రమే గోప్యంగా ఉంచుకునే సమాచారాన్ని కూడా ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చు. మీరు పంపే సందేశాల్ని ఈ యాప్ ద్వారా సేకరించవచ్చు. అలాగే ఈ యాప్ వినియోగదారుల హక్కుల్ని కూడా దెబ్బతీస్తుంది. ఇది ఫోన్ పనితీరుపై కూడా ప్రభావితం చేస్తుంది. అందుకే స్మార్ట్‌ఫోన్లను రక్షించడానికని చేసే ప్రయత్నం.. మెరుగైన పద్ధతుల్లో ఉండాలి. ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ వ్యవస్థను బలోపేతం చేయవచ్చు. తప్పనిసరి అని భావిస్తే.. యాప్‌కు కోడ్ తప్పనిసరి అని అభిప్రాయపడ్డారు.

# సూక్ష్మంలో మోక్షం



ఒక ఊర్లో ఓ వస్త్ర వ్యాపారి ఉండేవాడు. ఒకరోజు అతడు అద్దంలో తల దువ్వుకుంటూ ఉండగా తెల్ల వెంట్రుకలు కనిపించాయి. వయసు పైబడుతున్నదనే బాధ అతనిలో మొదలైంది. ఒలికిన పాలు, పగిలిన అద్దం తిరిగిరావన్న విషయం గుర్తుకొచ్చింది. ఉన్నంతలో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలనుకున్నాడు. ప్రయత్నాలు ప్రారంభించాడు. అయితే అంగడి వదిలి బయటికి రాలేని పరిస్థితి. 'ఏం చేయాలా' అని ఆలోచించాడు. ఊరి పెద్దలను అడిగితే పరిష్కారం దొరుకుతుందని భావించాడు. 'ఖర్చు, శారీరక శ్రమ లేకుండా, అనుకున్నప్పుడు, కూర్చున్న చోటే, చేయగలిగే ఆరోగ్య రహస్యం ఏదైనా చెప్పమ'ని కనబడిన వారందరినీ అడిగాడు. అది సాధ్యమయ్యేపని కాదని చాలామంది తేల్చి చెప్పారు.

కొందరు నవ్వి ఊ రకున్నారు. మరికొందరు తిండి తగ్గించమని సలహా ఇచ్చారు. 'తింటే కదలలేను, తినకపోతే మెదలలేను కదా నేను' అని ఆ సలహాని అతను విననట్లే గమ్మున ఉండిపోయాడు. ఒకరోజు ఊర్లోని రాములవారి గుడి దగ్గర ప్రవచనాలు చెబుతూ ఉంటే అక్కడికి వెళ్లాడు. ఆ ప్రవచనకర్త ఉపన్యాసం అయ్యేంత వరకు అక్కడే ఉండి చిన్నగా తన బాధ చెప్పుకొన్నాడు.

ఆయన వ్యాపారి భుజం తట్టి 'నీకోసం నువ్వు రోజూ ఓ గంటసేపు వెచ్చించగలవా?' అని అడిగాడు. కచ్చితంగా చేస్తానని బదులిచ్చాడు వ్యాపారి. ప్రవచనకర్త పక్కనే ఉన్న పూల తోటలోకి వ్యాపారిని తీసుకెళ్లి సులభమైన నాలుగు ముద్రలు నేర్పాడు. 'అంగడిలో ఉన్నప్పుడు ఖాళీ సమయాల్లో ముద్రలో ఉండు. చేతిలోని ఒక్కో వేలు పంచభూతాలలో ఒక్కో దానిని సూచిస్తుంది. వాటిని కలపడం ద్వారా శరీరంలోని మూలకాలు సమతుల్యం అవుతాయి.

అలాగేఉదయంఅర గంట,సాయంత్రం అర గంట ప్రశాంత వాతావరణంలో కూర్చుని ఓంకారం పలుకు. ఇలా చేయడం ద్వారా శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యం మెరుగుపడుతుంది' అని వివరించాడు. 'ఇన్నాళ్లూ ఇలాంటివి తెలియక, చేయక చాలా నష్టపోయాను కదా! మన భారత సంస్కృతి, సంప్రదాయాలు ఎంతో గొప్పవి. సూక్ష్మంలో మోక్షంగా మనకు ఎన్నో మంచి విషయాలు తెలియజేశాయి' అని తలుస్తూ అక్కడినుంచి కదిలాడు.

# మూఢనమ్మకం - ముప్పు!

ఒక ఊరిలో తేజ, కిరణ్ అనే ఇద్దరు స్నేహితులు ఉన్నారు. తేజ సైన్సుని నమ్మే తెలివైన అబ్బాయి. కిరణ్ జాతకాలు వంటి మూఢనమ్మకాలు కలిగిన అబ్బాయి . తేజ ఎప్పుడూ విజ్ఞాన శాస్త్ర పుస్తకాలు చదువుతూ, ప్రతి విషయాన్ని ఆలోచించి చేసేవాడు. కిరణ్ జ్యోతిష్కుడు చెప్పింది పాటించేవాడు. అదే ఊరిలో గణపతి శాస్త్ర అనే జ్యోతిష్యుడు ఉండేవాడు. ఆయన ఎప్పుడూ జాతకాలు, ము హూర్తాలు అంటూ జనాన్ని భయపెడుతూ ఉండేవాడు.

వార్షిక పరీక్షలు దగ్గరకు వచ్చాయి. తేజ స్నేహితుడు కిరణ్ చాలా కంగారు పడుతున్నాడు. చదవడం మానేసి, గణపతి శాస్త్ర దగ్గరకు వెళ్ళాడు. శాస్త్ర గారు కిరణ్ చేయి చూసి, 'నాయనా! నీ జాతకంలో




గ్రహాలుబాలేవు. నువ్వు ఎంత చదివినా లాభం లేదు. ఈఉంగరం పెట్టుకో, పరీక్షకు వెళ్ళే ముందు రాహుకాలం చూసుకో.. అప్పుడు మాత్రమే నువ్వు పాస్‌అవుతావు!' అని చెప్పి కొంత డబ్బు తీసుకున్నాడు.పరీక్షరోజు ఉదయంకిరణ్ తను బాగా చదివిన ప్రశ్నలు మననం చేసుకోకుండా, శాస్త్ర గారు చెప్పిన ముహూర్తం కోసం ఎదురుచూస్తూ కూర్చున్నాడు. అప్పటికే ఇరవైనిమిషాలు ఆలస్యమయ్యింది. తీరా పరీ కేంద్రానికి వెళ్తుంటే దారిలో ఒక నల్ల పిల్లి ఎదురైంది. "అయ్యో! అపశకునం.. ఇప్పుడు పరీక్ష రాస్తే ఫెయిల్ అవుతానేమో!" అని భయపడి అక్కడే పది నిమిషాలు ఆగిపోయాడు. లోపలికి వెళ్ళేసరికి పరీక్ష మొదలై అరగంట అయిపోయింది. కంగారులో తెలిసిన జవాబులు కూడా మర్చిపోయాడు.

మరోవైపు తేజ మాత్రం, సమయానికి వెళ్లి ప్రశాంతంగా పరీక్ష రాశాడు. ఫలితాలు వచ్చాయి. తేజకు ఫస్ట్ మార్కులు వచ్చాయి, కిరణ్ మాత్రం ఫెయిల్ అయ్యాడు. ఏడుస్తూ కిరణ్, తేజ దగ్గరకు వచ్చాడు. 'నేను ఉంగరం పెట్టుకున్నాను, ముహూర్తం చూశాను, అయినా ఎందుకు ఫెయిల్ అయ్యాను?' అని అడిగాడు.

అప్పుడు తేజ నవ్వుతూ ఇలా అన్నాడు.

"కిరణ్! ఆకాశంలో ఎక్కడో ఉన్న గ్రహాలు మనం రాసే పరీక్షను ఎందుకు మారుస్తాయి? మనం బాగా చదివితే మెదడులో జ్ఞానం పెరుగుతుంది. కానీ చేతికి ఉన్న ఉంగరం కాదు కదా ! పిల్లి ఎదురైతే అపశకునం అనుకోవడం ఒక భ్రమ మాత్రమే.

ఆ పిల్లి తన పని మీద తాను వెళ్తుంటే, నువ్వు భయపడి నీ సమయాన్ని వృథా చేసుకున్నావు. ఆ పదినిమిషాలు ఉంటే నువ్వు మరికొన్ని జవాబులు రాసేవాడివి కదా?" అన్నాడు. .

తేజ మాటలతో కిర ణ్‌కుజ్ఞానోదయమైంది. "కష్టపడి చదవడమే తప్ప, మొక్కే రాళ్లు, చేతికి పెట్టుకునే ఉంగరాలు మన భవిష్యత్తును మార్చవు' అన్నాడు. అప్పుడు కిరణ్‌కి తెలిసివచ్చింది.

# 400 మీటర్లకు రూ 18 వేలు వసూలు!




ముంబై: అరకిలో మీటరు దూరం కూడా లేని గమ్యానికి ఒక విదేశీ పర్యాటకురాలి నుంచి క్యాబ్ డ్రైవర్ రూ.18 వేలు వసూలు చేసి దారుణంగా మోసగించాడు. బాధితురాలు ఈ విషయాన్ని ఎక్స్‌లో వెల్లడించింది. ఈ నెల 26న ముంబైలో అమెరికా పర్యాటకురాలు ముంబైలో హిల్టన్ హొటల్‌కు వెళ్లడానికి ఒక ట్యాక్సీ ఎక్కింది. ఒక క్యాబ్ డ్రైవర్, మరో వ్యక్తి కలిసి ఆమెను కారులో 20 నిమిషాలు తిప్పి, తీరాబయలుదేరిన ప్రదేశానికి కేవలం 400 మీటర్ల దూరంలోని ఆమె హొటల్‌లో దింపి, ఆమె దగ్గర నుంచి 200డాలర్లు (రూ.18, 000) వసూలు చేశారు. తనకుజరిగిన మోసాన్ని ఆమెఎక్స్‌లో తెలిపి, ఆ క్యాబ్ వివరాలుకూడా వెల్లడించడంతో స్పందించిన ముంబై సహర్ పోలీసులు క్యాబ్ డ్రైవర్ దేశ్‌రాజ్ యాదవ్ (20)ను అరెస్ట్ చేశారు.

# అంతరించిపోతున్న చిరుధాన్యాలు..



ఇంద్రవెల్లి : సంప్రదాయ వంటకాల్లో మనిషి ఆరోగ్యానికి కీలకమైన చిరు ధాన్యాలు పల్లెల్లో రాను రాను కను మరుగవుతున్నాయి. తాత, ముత్తాత కాలం నాటి మంచి పోషక విలువలు కలిగిన కొన్ని పంటలు కనిపించకుండా పోయాయి. రక్తపోటు, మధుమేహంతో బాధపడేవారికి చిరు ధాన్యాలు సరైన ఆహారమని ఆహార నిపుణులు చెబుతున్నారు. మనిషి శరీరానికి అవసరమైన మంచి పోషక విలువలు ఉన్న చిరు ధాన్యాలు కొర్రలు, సామలు, అండు కొర్రలు, అరికెలు, జొన్నలు వంటివి క్రమ క్రమణ తగ్గుతూ వస్తున్నాయి. ఆధునిక జీవన శైలిలో అనారోగ్య సమస్యలకు చెక్ పెట్టేందుకు చిరు ధాన్యాలు వాడకం తప్పని సరి అని ఆహారపు నిపుణులు తెలుపుతున్నారు. ఈ యుగంలో చాలా మంది రైతులు వాణిజ్య పంటల సాగు వైపు మొగ్గు చూపడంతో చిరు ధాన్యాల పంట సాగు అంతరించిపోతుంది. బాహ్య దేశాల ఆహారా రుచులకు ప్రజలు అలవాటు పడి మంచి పోషక విలువలు కలిగిన చిరు ధాన్యాలను వాడకం మర్చిపోవడంతో ఎన్నో అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్నారు. తాత, ముత్తాతల కాలంలో పండించిన చిరు ధాన్యాల స్థానంలో వాణిజ్య పంటల సాగు పెరగడంతో చిరు ధాన్యాలు అంతరించిపోతున్నాయి. చిరు ధాన్యాలు ఆహార ప్రయోజనాలే ,బరువు తగ్గుదల,గుండె సంబంధిత వ్యాధులకి మేలు చేస్తుంది, తదితర సమస్యలకు రోగ నిరోధక శక్తి పెంపొందిస్తుందనీ ఆహారపు నిపుణులు చెబుతున్నారు. చిరు ధాన్యాలు ఆహారంగా తీసుకోవడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు పరిష్కరించ బడుతాయి. పైత్యం, గుండె మంట కడుపు ఉబ్బరం, ఆడవారి రుతు సమస్యలు, కీళ్ల నొప్పుల వంటి సమస్యలకు ఔషద లాంటిది. కొర్రలు మధుమేహం వ్యాధిగ్రస్తులకు మంచి ఆహారం. వీటిలోయంటి ఆక్సిడెంట్లు ఆర్థికంగా ఉంటాయి.

జొన్న,కొర్రలలో అధిక పీచు పదార్థం,మాంసకృత్తులు, ఐరన్, మాంగనీసు, మెగ్నీషియం, భూస్వరం, విటమిన్స్ ఉండడంతో ప్రజల ఆరోగ్యానికి మెరుగు పరచడంలో చిరు ధాన్యాలు ఎంతో కీలకమవుతున్నాయి. వాణిజ్య పంటలకు దక్కుతున్న ప్రోత్సాహకం, కనీస మద్దతు ధర చిరు ధాన్యాలకు దక్కడం లేదు. ప్రభుత్వాలు చొరవ తీసుకొని చిరు ధాన్యాలకు కొనుగోలు కేంద్రాలతో పాటు కనీస మద్దతు ధర ఉండేటట్లు ఏర్పాట్లు చేసుకోవాలని రైతులు కోరుతున్నారు. చిరు ధాన్యాల రైతులకు చైతన్యం అవగాహన కల్పించే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని, చిరు ధాన్యాల సాగును లాభదాయకంగా మార్చడానికి మెరుగైన సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రోత్సహించాలని రైతులు కోరుతున్నారు.

# మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే అరికెలు..

## వీటిని తినకపోతే మీరు ఈ లాభాలను కోల్పోతారు..



ఆరోగ్యంగా ఉండేందుకు ప్రస్తుతం చాలా మంది మిల్లెట్స్‌ను తింటున్నారు. వీటినే చిరు ధాన్యాలు లేదా సిరి ధాన్యాలు అని కూడా పిలుస్తారు. చిరు ధాన్యాలు అనగానే చాలా మంది రాగులు, జొన్నలు, సజ్జలు అని గుర్తుంచుకుంటారు. కానీ వీటిల్లో ఇంకా అనేక రకాలు ఉన్నాయి. అవి కూడామనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ఇక చిరు ధాన్యాల్లో ఒకటైన అరికెలను కూడా మనం తినవచ్చు. వీటినే కోడో మిల్లెట్స్ అని కూడా పిలుస్తారు. పూర్వం ప్రజలు అరికెలను కూడా ఎక్కువగానే తినేవారు. వీటితో జావ, ఉప్మా, అన్నం వంటివి వండి తినవచ్చు. ఇవి ఎంతో రుచిగా ఉంటాయి. అనేక పోషకాలను మనకు అందిస్తాయి. ఈ క్రమంలోనే అరికెలను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక లాభాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు.

**జీర్ణ వ్యవస్థకు..:** అరికెలను తినడం వల్ల ఫైబర్ సమృద్ధిగా లభిస్తుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఆహారం సరిగ్గా జీర్ణం అయ్యేలా చేస్తుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. అరికెలు ప్రీబయోటిక్ ఆహారంగా కూడా పనిచేస్తాయి. అంటే వీటిని తింటుంటే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. జీర్ణ సమస్యలు రాకుండా చూస్తుంది. షుగర్ ఉన్నవారికి కూడా

ఇవి ఎంతో మేలు చేస్తాయి. అరికెల గ్లైసీమిక్ ఇండెక్స్ (జీఐ) విలువ తక్కువగా ఉంటుంది. అందువల్ల వీటిని తింటే రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. ఇది షుగర్ ఉన్నవారికి ఉపయోగపడే విషయం. అలాగే టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు వీటిని తింటుంటే షుగర్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. డయాబెటిస్ ఎల్లప్పుడూ నియంత్రణలో ఉంటుంది.

**గుండె ఆరోగ్యానికి..:** అరికెలను తింటుంటే యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. వీటిల్లో పాలిఫినాల్స్, ఫ్లేవనాయిడ్స్ అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడి, వాపులనుతగ్గిస్తాయి. దీని వల్ల గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. అరికెలలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు కూడా ఉంటాయి. అందువల్ల వీటిని తింటుంటే ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. వీటి వల్ల కీళ్ల నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది. మోకాళ్ల నొప్పులను సైతం తగ్గించుకోవచ్చు. అలాగే ఔట్ ఉన్నవారు ఉపశమనం పొందవచ్చు.

**కొలెస్ట్రాల్ స్థాయిలకు..:** అరికెలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. వీటిని తింటే మెగ్నీషియం అధికంగా లభిస్తుంది. ఇది కండరాలను ప్రశాంతంగా మారుస్తుంది.

కండరాల నొప్పులను తగ్గిస్తుంది. రక్త సరఫరా నియంత్రణలో ఉండేలా చేస్తుంది. అరికెలలో ఉండే పొటాషియం బీపీని నియంత్రిస్తుంది. దీని వల్ల హైబీపీ ఉన్నవారికి ఎంతో వేలు జరుగుతుంది. ఇలా అరికెలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# ఖతార్‌లో తెలంగాణ నారీశక్తి..

పక్కింటోడికి కష్టమొస్తేనే సంబంధం లేనట్లు వ్యవహరించే రోజులి వి. కానీ, ఆ మహిళమాత్రం దేశంకాని దేశంలో వలసకూలీల అవస్థలు తెలుసుకుంది. ఏజెంట్ మోసానికి బలై ఖతార్‌లో తెలుగువాళ్లు పడే దీనావస్థలు చూసి చలించింది. వారి కడుపునింపి ఇంటికి సాగనంపుతున్నది నందిని అబ్బగౌని. ఉద్యోగం కోసం గల్ఫ్‌బాటపట్టిన ఆమె.. నేడు ఐసీసీ కల్చరల్ కోఆర్డినేటర్ స్థాయికి ఎదిగింది. సేవా కార్యక్రమాలను విస్తరించి నారీశక్తి పురస్కారాన్ని సైతం కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా గల్ఫ్ కార్మికుల గొం తుకైన ఈ తెలంగాణ బిడ్డను.. జిందగీ పలకరించింది. ఆ విశేషాలు ఆమె మాటల్లోనే నేను పుట్టింది మేడ్చల్ జిల్లాలోని అలియాబాద్. పెరిగిందంతా హైదరాబాద్. నాన్న సిండికేట్ బ్యాంక్‌లో ఉద్యోగి. అమ్మ గృహిణిగా మా ఆలనాపాలనా చూసుకున్నది. ఎంబీఏ పూర్తి చేసిన నేను..మజీద్‌పూర్‌కు చెందిన మా మేనబావ శ్రీధర్‌ను ప్రేమిం చి 2008లో పెళ్లి చేసుకున్నాను. ఉద్యోగరీత్యా ఆయన 2011లో ఖతార్‌కు వెళ్లగా, నేను 2013లో వెళ్లాను. అప్పటికే మాకిద్దరు అమ్మాయిలు. గతంలో హైదరాబాద్‌లో ఉద్యోగ అనుభవం ఉండటంతో ఖతార్‌లో కూడా ఆయనతోపాటు ఉద్యోగంలో చేరా. ఆఫీస్, ఇల్లు ఇవే ప్రపంచమని బతుకుతున్న నన్ను.. ఖతార్ పరిస్థితు లు పూర్తిగా మార్చాయి. ఇక్కడి ఎండలను చూసి బెంబేలెత్తిపోయేదా న్ని. ఏసీలో కూర్చొని పనిచేసే మాకే అంత భయముంటే.. నిత్యం ఎండలోనే పనిచేసే కార్మికులను తలచుకుంటేనే గుండె తరుక్కుపో యేది. కానీ, అప్పుడు వాళ్లకోసం ఏమీ చేయలేని పరిస్థితి నాది. ఆ రెండు సంఘటనలే..: ఒకరోజు ఆఫీస్‌కు వెళ్తున్నప్పుడు ఏజెంట్ల చేతిలో మోసపోయిన ఓ ముస్లిం యువతి కనిపించింది. ఆమె బాధను చూసి, వెంటనే ఆమెను ఖతార్‌లోని భారత రాయబార కార్యాలయా నికి తీసుకెళ్లాను. ఆమెకు జరిగిన అన్యాయాన్ని అధికారులకు వివరిం చాను. వాళ్ల సహకారంతో ఆ అమ్మాయిని తిరిగి స్వదేశానికి పంపిం చాను. అది నా జీవితంలో ఎదురైన మొదటి అనుభవం. ఇక రెండో ఘటన మాత్రం.. నా జీవితాన్నే మార్చేసింది. తెలుగు రాష్ట్రాలకు చెందిన 21మంది యువకులు ఏజెంట్ల మోసానికి బలైపోయారు. ఎడారి దేశంలో పనిదొరక్క, ఇంటి నుంచి తెచ్చుకున్న డబ్బులు అయిపోవడంతో పస్తులుండ టం.. నన్ను ఎంతగానో కలిచివేసింది. వాళ్లకు తిండిపెట్టి, ఒకనెల రూమ్ రెంట్ కట్టి తిరిగి వాళ్లను మన దేశానికి పంపించాను. ఇలాంటి బాధితులు చాలామంది ఉన్నారని అప్పుడే తెలుసుకున్నా. వాళ్లందరికీ నావంతు సహాయం చేసేందుకు నా జీతంలో పదిశాతం డబ్బులను కేటాయించడం మొదలుపెట్టా.

గుర్తుంచుకొని మరీ..: ప్రపంచాన్ని వణికించిన కరోనా సంక్షోభంలో ఎంతోమంది వలసకూలీలు ఇబ్బంది పడ్డ విషయం మనకు తెలిసిందే కదా. అప్పటికే తెలుగు రాష్ట్రాలనుంచి వచ్చిన వలసకార్మి కులు 'మేము సచ్చినా ఈ దేశంలో ఉండం. మా దేశానికి పంపించ ండి' అంటూ అభ్యర్థనలు చేశారు. ముందుగా వృద్ధులు, రోగులు, గర్భిణులు, బాలింతలను అత్యవసరంగా పంపించేందుకు డేటా సిద్ధం చేసుకున్నాం. ఆసమయంలోనే ఓ మహిళ నా వద్దకు వచ్చి.. 'నేను సరోగసి ద్వారా బిడ్డకు జన్మనిచ్చాను. ఆ పాప ప్రస్తుతం భారత్‌లో ఉంది.ఆమెను వెంటనే చూడాలి. దయచేసి నన్ను పంపించండి' అంటూ వేడుకుంది. తాను గర్భం దాల్చకపోయినా బిడ్డకోసం అధికారులను ఒప్పించి ఆమెను ఫ్లయిట్ ఎక్కించా. ఆవిడ ఇటీవల ఖతార్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమానికి తన బిడ్డతో వచ్చి నన్ను గుర్తుపట్టిమరీ కృతజ్ఞతలు చెప్పింది. సహాయం చేసిన నేను ఎప్పుడో మరిచిపోయా! కానీ, ఆమె మాత్రం గుర్తుపెట్టుకుంది. ఎంతో సంతోషం కలిగిన సంఘటన అది.

మనపండుగకు ప్రాణం..: ఖతార్‌లోని తెలుగువాళ్లలో ఏపీకి చెంది న వాళ్లే ఎక్కువ ఉంటారు. నేను వచ్చిన కొత్తలో బతుకమ్మ పండక్కి, బతుకమ్మ ఆడుకునేందుకు ఆఫీస్‌నుంచి తొందరగా వెళ్తుంటే ఎగతాళి చేసేవాళ్లు. అప్పుడే అనుకున్నా.. విదేశాలకు కూడా మన సంస్కృతిని పరిచయం చేయాలని. ఈ దేశంలో ఏ కార్యక్రమం చేయాలన్నా ప్రభుత్వం అనుమతి పొందాలి. అప్పటికే మా ఆయన ఓ సంఘంలో సభ్యుడిగా ఉన్నందున.. వారి అధ్వర్యంలో బతుక మ్మ సంబురాలను ఖతార్‌లో తొలిసారి నిర్వహించా. ఆ తరువాత 2019లో కొంతమందిమి కలిశాం. ఇక అప్పటిను ంచి పండుగలు-పబ్బాలన్నీ అధికారికం గా చేయడం ప్రారంభించాం. ఆంధ్రప్రదే శ్‌కు చెందిన వాళ్లు కూడా ఇందులో సభ్యులుగా చేరడం విశేషం. ఒకవైపు గల్ఫ్ కార్మికులకు చేయూతనిస్తూ, మరో వైపు తెలుగు సంస్క ృతికి దోహదం చేస్తు న్నందుకు.. నా సేవలను గుర్తించి భా రత రాయబార కార్యాలయం 2024లో ఇండియన్ కల్చరల్ సెంటర్(ఐసీసీ)కి నన్ను నామినేట్ చేసింది.



# బాలకృష్ణ మూవీలో కాజల్ అగర్వాల్

## ఫస్ట్ లుక్ విడుదల చేసిన మూవీ మేకర్స్

నందమూరి బాలకృష్ణ, మాస్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'ఎన్‌డికె111' నుంచి మేకర్స్ బిగ్ సర్‌ప్రైజ్ ఇచ్చారు. శుక్రవారం హీరోయిన్ కాజల్ అగర్వాల్ పుట్టినరోజు సందర్భంగా ఆమె ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేస్తూ చిత్రంలో కాజల్ హీరోయిన్‌గా నటిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. దీంతో గత కొన్ని వారాలుగా ఈ ప్రాజెక్ట్‌పై నెలకొన్న ఊహాగానాలకు ఫుల్‌స్టాప్ పడింది. తాజాగా విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో కాజల్ సింపుల్ చీరకట్టులో, కళ్లజోడు ధరించి అత్యంత గంభీరంగా కనిపించింది. కార్యాలయ వాతావరణంలో నిలబడి ఉన్న ఆమె లుక్‌లో సీరియస్‌నెస్, పవర్‌ఫుల్ వైబ్ స్పష్టంగా కనిపిస్తోంది. స్టార్ హీరోయిన్‌ను ఇలా డీ-గ్లామర్ లుక్‌లో చూపించడంతో పాత్రపై క్యూరియాసిటీ ఒక్కసారిగా పెరిగింది. పోస్టర్‌తో పాటు చిత్ర బృందం కాజల్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ, ఈ సినిమా ఆమె కెరీర్‌లో మరో మైలురాయిగా నిలుస్తుందని పేర్కొంది. 'భగవంత్ కేసరి' తర్వాత బాలకృష్ణ, కాజల్ కాంబినేషన్‌లో వస్తున్న రెండో చిత్రమిది. 'భగవంత్ కేసరి'లో కాజల్ పాత్రకు మంచి పేరు వచ్చిన సంగతి తెలిసిందే. అయితే 'ఎన్‌బికె111'లో మాత్రం ఆమె పూర్తి స్థాయి కథానాయికగా, కథను మలుపు తిప్పే కీలక పాత్రలో కనిపించనుందని ఫిల్మ్ నగర్ వర్గాలు చెబుతున్నాయి. యాక్షన్, ఎమోషన్‌ల మేళవింపుగా భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్ర షూటింగ్ ఇప్పటికే శరవేగంగా జరుగుతోంది.

# తెలంగాణ ఫోక్ సింగర్ నాగదుర్గకు హీరోయిన్ ఛాన్స్

'కాపోళ్ల ఇంటికాడా', 'పేరుగల్ల పెద్దిరెడ్డి', 'దారి పొంటొతుండు' వంటి విలక్షణమైన జానపద గీతాలతో, తన అద్భుతమైన నృత్యంతో యూట్యూబ్‌లో మిలియన్ల కొద్దీ వ్యూస్ సొంతం చేసుకున్న ప్రముఖ ఫోక్ సింగర్, డాన్సర్ నాగదుర్గ టాలీవుడ్‌లో బంపర్ ఆఫర్ కొట్టేసింది. డిజిటల్ ప్లాట్‌ఫామ్‌పై తన మార్కు జానపద నృత్యాలతో సెన్సేషన్ సృష్టించిన ఈ తెలంగాణ జానపద కళాకారిణి, ఇప్పుడు ఏకంగా సిల్వర్ స్క్రీన్ పై హీరోయిన్‌గా అదృష్టాన్ని పరీక్షించుకోబోతోంది. ప్రముఖ క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ కి చెందిన 'సుకుమార్ రైటింగ్స్' మరియు సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్ బన్నీ వాస్ కి చెందిన 'బన్నీ వాస్ ప్రొడక్షన్స్' సంయుక్తంగా నిర్మిస్తున్న ఒక క్రేజీ ప్రాజెక్టులో నాగదుర్గకు హీరోయిన్‌గా లక్కీ ఛాన్స్ దక్కింది. ఈ సినిమాలో హీరోగా వైవిధ్యమైన పాత్రలతో టాలీవుడ్‌లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ప్రియదర్శి నటించబోతున్నాడు. ఈ సినిమాతో వంశీ రెడ్డి దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. ఇప్పటికే 'కలివి వనం' అనే ఓ విలక్షణమైన చిత్రంలో నటించిన నాగదుర్గ, ఆ తర్వాత తమిళంలోనూ ఓ క్రేజీ ప్రాజెక్ట్ లో నటించింది. ఇప్పుడు టాలీవుడ్ లోని మోస్ట్ సక్సెస్‌ఫుల్ బ్యానర్ల నిర్మాణంలో, ప్రియదర్శి సరసన లీడ్ రోల్ పొంది ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. నాగదుర్గ పల్లెటూరి నైపథ్యం, ఆమె సహజ సిద్ధమైన నటన, హావభావాలు ఈ చిత్రానికి ప్రధాన బలం కానున్నాయని తెలుస్తోంది.తెలంగాణ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా తెరకెక్కబోతున్నట్లు సమాచారం.



# ధనుష్ తాజా చిత్రం ఓం






తమిళ స్టార్ నటుడు ధనుష్ 55వ చిత్రానికి సంబంధించిన క్రేజీ అప్‌డేట్ వచ్చేసింది. డి 55గా తెరకెక్కుతున్న ఈ పాన్ ఇండియా చిత్రానికి 'ఓం అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఫిక్స్ చేస్తూ, మేకర్స్ అదిరిపోయే గ్లింప్స్‌ను విడుదల చేశారు. దట్టమైన అడవులు, కొండల నడుమ సాగే ఇంటెన్స్ యాక్షన్ డ్రామాగా ఈ గ్లింప్స్ కట్ చేశారు. అమాయక గిరిజనులను సాయుధ బలగాలు చుట్టుముట్టగా, భయంతో ఉన్న వారంతా ఒక్కసారిగా 'అణ్ణా మలైయార్‌కు!' అని నినదించే సీన్ ఒళ్లు గగుర్పొడిచేలా ఉంది. ఆ వెంటనే వర్షం, పొగమంచు మధ్య చేతిలో తుపాకితో ధనుష్ వయలెంట్ అవతారంలో ఎంట్రీ ఇస్తాడు. తుపాకులు పట్టుకున్న బలగాలతో ఒంటిచేత్తో తలపడే యాక్షన్ సీక్వెన్స్‌లు సినిమాపై అంచనాలను ఆకాశానికి చేర్చాయి. ఈ చిత్రాన్ని మేకర్స్ మల్టీ-పార్ట్ సిరీస్‌గా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. 'అమ-రన్' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత వస్తున్న ప్రాజెక్ట్ కావడంతో 'ఓం'పై భారీ హైప్ నెలకొంది. ఈ చిత్రంలో ధనుష్‌తో పాటు మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి, టాలెంటెడ్ హీరోయిన్ సాయి పల్లవి, యంగ్ సెన్సేషన్ శ్రీలీల కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అయితే ఫస్ట్ స్ట్రయిక్‌లో కేవలం ధనుష్ యాక్షన్ పోర్షన్ మాత్రమే చూపించి, మమ్ముట్టి, సాయి పల్లవి లుక్స్‌ను సస్పెన్స్‌గా ఉంచారు. సాయి పల్లవి ఈ చిత్రంలో పోలీస్ ఆఫీసర్‌గా కనిపించనుందని టాక్. యంగ్ మ్యూజిక్ సెన్సేషన్ సాయి అభ్యంకర్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ గ్లింప్స్‌కు ప్రాణం పోసింది. వండర్‌బార్ ఫిలింస్, ఆర్‌టేక్ స్టూడియోస్ సంయుక్తంగా భారీ బ్జడెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ఈ చిత్రం అక్టోబర్ 16న ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది.

# సుమంత్ హీరోగా మహేంద్రగిరి వారాహి

అక్కినేని కంపౌండ్ నుంచి సుమంత్ హీరోగా, ఆధ్యాత్మిక అంశాల నేపథ్యంలో విలక్షణమైన చిత్రాలను తెరకెక్కించే దర్శకుడు సంతోష్ జాగర్లపూడి కాంబినేషన్‌లో వస్తున్న సరికొత్త చిత్రం 'మహేంద్రగిరి వారాహి'. భక్తి, పురాతన నమ్మకాలు, సైన్స్ అండ్ మిస్టరీ చుట్టూ తిరిగే ఈ ఆధ్యాత్మిక సస్పెన్స్ థ్రిల్లర్ అఫీషియల్ టీజర్ విడుదలైన క్రమంలో సోషల్ మీడియాను ఊపేస్తూ, సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. మహేంద్రగిరి కొండల బ్యాక్‌డ్రాప్‌లో, వరాహి మాత దివ్య శక్తి చుట్టూ అల్లిన కథతో ఈ సినిమా రూపొందుతోంది. తాజాగా విడుదలైన టీజర్ ఆడియన్స్‌ను సరికొత్త లోకంలోకి తీసుకెళ్లింది. అక్కడ జరిగే కొన్ని అంతుచిక్కని సంఘటనలు, భూగర్భంలో దాగి ఉన్న రహస్యాలు, ప్రకృతి సృష్టించే వింతలు ఈ టీజర్‌లో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ప్రతి ఫ్రేమ్‌లోనూ ఒక తెలియని గంభీరమైన వాతావరణాన్ని, హారర్ ఎలిమెంట్స్‌ని దర్శకుడు పర్‌ఫెక్ట్‌గా ఎలివేట్ చేశారు. విజువల్స్ చాలా గ్రాండ్‌గా ఉండటమే కాకుండా, సినిమా కథలో ఏదో ఒక పెద్ద రహస్యమే దాగి ఉ ందనే క్యూరియాసిటీని ప్రేక్షకుల్లో బలంగా నాటాయి. ఈ సినిమాకు ప్రముఖ సంగీత దర్శకుడు అనూప్ రూబెన్స్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ టీజర్‌కు ప్రాణంగా నిలిచింది. ఆధ్యాత్మిక శ్లోకాలతో పాటు, థ్రిల్లింగ్ సీన్లను నెక్స్ట్ లెవెల్‌కి తీసుకెళ్లేలా ఆయన మ్యూజిక్ అందించారు. ప్రతాప్ ఆర్. కృష్ణ సినిమాటోగ్రఫీ మైండ్ బ్లోయింగ్ అనిపించేలా ఉ ంది. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ పనులు అన్నపూర్ణ స్టూడియోస్ లో శరవేగంగా జరుగుతున్నాయి. రాజశ్యామల ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు బ్రిడ్జ్ ఫిల్మ్స్ బ్యానర్లపై కలిపు మధు, లక్ష్మణ్ సంయుక్తంగా ఈ భారీ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో సుమంత్ సరసన మీనాక్షి గోస్వామి హీరోయిన్‌గా నటిస్తుండగా, మాళవిక నాయర్, హాస్యబ్రహ్మ బ్రహ్మానందం, వెన్నెల కిషోర్, రాజీవ్ కనకాల, అలీ లాంటి భారీ తారాగణం కీలక పాత్రలు పోషిస్తున్నారు.




Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavani1@gmail.com